Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 104 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 26 - 10 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## బీఎంసీ ఎన్నికలపై బీజేపీ కసరత్తు.. 150 సీట్లలో పోటీ యోచన





**ముంబై:** త్వరలో జరుగనున్న ప్రతిష్టాత్మక బ్రిహాన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై బీజేపీ కసరత్తు ప్రారంభించింది. మహాయుతి కూటమిలో భాగంగా 140 నుంచి 150 సీట్లలో పోటీ చేయాలని కమలనాథుల ఆలోచనగా ఉంది. బీజేపీ భాగస్వామ్య పార్టీ అయిన ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 70 నుంచి 80 సీట్లలో పోటీ చేసే అవకాశా లున్నాయి. శివసేన (యూబీటీ), కాంగ్రెస్, ఎన్‌సీపీ (శరద్ పవార్)తో కూడిన 'మహా వికాస్ అఘాడి'లో అంతర్గత విభేదాలున్నాయని, దీనిని అవకాశంగా మలుచుకుని ఎంవీఏకు సంప్రదాయంగా పట్టున్న ప్రాంతాల్లో పాగా వేయాలని బీజేపీ ఆలోచనగా ఉంది. ఇందుకు అనుగుణంగా బూత్ మేనేజిమెంట్, ఓటర్లను నేరుగా కలుసుకోవడం, స్థానిక సమస్యలపై ముంబై బీజేపీ యూనిట్ దృష్టి సారించింది. కూటమి భాగస్వామ్య నేతలు ఐకమత్యంగా ఉండాలని, ఎలాంటి ప్రకటనలు చేయకుండా సంయమనం పాటించాలని, అంతర్గత విభేదాలకు తావీయరాదని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మహాయుతి కూటమి నేతలకు విజ్ఞప్తి చేశారు. బీఎంసీ ఎన్నికలు ఇటు మహాయుతి కూటమితో పాటు ఉద్ధవ్ ఠాక్రే సారథ్యంలోని మహా వికాస్ అఘాడికి కూడా కీలకమే.

ముంబై మున్సిపల్ పవర్ డైనమిక్స్ ప్రభావం 2029లో జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైన కూడా ఉంటుందని పరిశీలకుల అభిప్రాయంగా ఉంది. బీఎంసీ ఎన్నికల్లో ఠాక్రే సోదరులు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే పొత్తు పెట్టుకుం టారనే బలమైన అంచనాలు ఉన్నాయి. ఇదే సమయంలో బీజేపీ సైతం ఒంటరిగా పోటీకి వెళ్లాలని అనుకోవడం లేదు. హిందుత్వ ఓట్లు, ప్రభుత్వ అనుకూల ఓట్లు చీలకుండా మహాయుతి భాగస్వామ్య పార్టీలతోనే కలిసి వెళ్లాలని భావిస్తోంది. వేర్వేరుగా పోటీ చేస్తే ఎంవీఏకు, ముఖ్యంగా మరాఠీల ప్రభావం ఎక్కువగా కనిపించే రాజ్ థాకరే ఎంఎన్ఎస్‌కు లబ్ధి చేకూరే అవకాశం ఉందని బీజేపీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. మరాఠీల ఓట్లు, మైనారిటీ కమ్యూనిటీ ఓట్లను ఠాక్రే కూటమి ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని, బీజేపీ ప్రధాన ఓటు బ్యాంకుగా అగ్రవర్ణాల వాణిజ్య వర్గాలు, నార్త్ ఇండియన్లు, గుజరాజతీలు ఉన్నారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐక్యత, సమన్వయంతో బీఎంసీ ఎన్నికల్లో మహాయుతి సత్తా చాటాలని బీజేపీ వ్యూహ రచనగా ఉంది.

## కర్నూలు బస్సు ప్రమాదంలో కీలక మలుపు




**కర్నూలు, (రాజధాని వార్తలు):** కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలం చిన్నటేకూరు దగ్గర నిన్న(శుక్రవారం) ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో వేమూరి కావేరి సంస్థకి చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ ఏసీ బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది ప్రయాణికులు మృతి చెందారు. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. అయితే ఈ బస్సు ప్రమాదంలో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. బైక్, బస్సు ప్రమాదం వేర్వేరు ఘటనలుగా కర్నూలు జిల్లా పోలీసులు గుర్తించారు. ఈ బస్సుని ఢీకొనడానికి ముందే శివశంకర్ బైక్‌కి ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో బైక్‌పై శివశంకర్, ఎర్రిస్వామి అనే ఇద్దరు వ్యక్తులు ప్రయాణించారని పోలీసులు గుర్తించారు. రెయిలింగ్‌ను ఢీకొట్టి శివశంకర్ బైక్‌తో సహా రోడ్డుపై పడ్డారని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రగాయాలతో స్పాట్‌లోనే శివశంకర్ మృతి చెందాడని తెలిపారు. ఈ క్రమంలో శివశంకర్ బైక్‌ను పక్కకు లాగడానికి ఎర్రిస్వామి ప్రయత్నించాడని వివరించారు. అదే సమయంలో బైక్‌ను కావేరి బస్సు ఢీకొట్టిందని చెప్పుకొచ్చారు. బైక్‌ను కావేరి బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు వ్యాపించాయని తెలిపారు. మంటలు ఒక్కసారిగా వ్యాపించి ఈ బస్సు దగ్ధమైందని వెల్లడించారు. అయితే ఈ ఘటనలో ఎర్రిస్వామి స్వల్పగాయాలతో తప్పించుకున్నాడని అన్నారు. ఎర్రిస్వామి స్టేట్‌మెంట్ ఆధారంగా ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు కర్నూలు జిల్లా పోలీసులు పేర్కొన్నారు.



**రాజధాని అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయానికి ముందు సీడ్ యాక్సిస్ రోడ్డు E3 -N 11 జంక్షన్ దగ్గర వరుణ్ హాస్పిటలిటీ సంస్థకు స్టార్ హెూటల్ నిర్మాణము కొరకు ప్రభుత్వం కేటాయించిన స్థలం.**

**ఫోటో సేకరణ - యస్ ఆర్ ఆర్**

## ప్రవాసాంధ్రులకు ప్రత్యేక పథకం.. దుబాయ్‌లో ప్రారంభించిన సీఎం



**అమరావతి, (రాజధాని వార్తలు):** గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న ప్రవాసాంధ్రులకు భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఓ పథకాన్ని తీసుకు వచ్చింది. 'ప్రవాసాంధ్ర భరోసా' పేరుతో ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దుబాయ్‌లో ప్రారంభించారు. ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్టీ సొసైటీ ద్వారా ప్రవాసాంధ్ర భరోసా భీమా పథకాన్ని అందించనుంది. ఈ పథకం ద్వారా విదేశాల్లో పనిచేస్తున్న ఆంధ్రాకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ఉద్యోగులు, వలస కార్మికులు, విద్యార్థుల కోసం ఈ పథకం తీసుకొచ్చింది రాష్ట్ర సర్కార్. బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వల్ల మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ వినియో గించుకోవచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ పథకంలో నమోదు చేసుకోవడానికి https://apnrts.ap.gov.in/insurance వెబ్ సైట్‌ను సందర్శించవచ్చు. మరిన్ని వివరాల కోసం 24/7 అందుబాటులో ఉండేలా హెల్ప్‌లైన్ నెంబర్ 86323 40678, వాట్సాప్ నెంబర్ 8500027678లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకే వీలు కల్పించింది సర్కార్.

## వాయుగుండం ఎఫెక్ట్.. ఏపీలో భారీ వర్షాలు



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గడిచిన 3 గం టలుగా.. గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులు తోందని తెలిపారు ప్రఖర్ జైన్. ప్రస్తుతానికి పోర్ట్‌బ్లెయిర్‌కి 440 కిలోమీటర్లు.. విశాఖపట్నానికి 970 కిలోమీటర్లు.. చెన్నైకి 970 కిలోమీటర్లు, కాకినాడకి 990 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కి 1040 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయిందని వివరించారు. ఇది పశ్చిమ – వాయువ్య దిశగా కదులుతూ, రేపటి (ఆదివారం)కి తీవ్ర వాయుగుండంగా.. ఎల్లుండి(సోమవారం) ఉదయానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు ప్రఖర్ జైన్. ఉత్తర – వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మచిలీపట్నం – కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వివరించారు. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

## ఆస్ట్రేలియా పర్యటనపై లోకేష్ ఆసక్తికర ట్వీట్



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటన కొనసాగింది. ఏడు రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటించిన లోకేష్.. వివిధ సంస్థలు, యూనివర్సిటీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానించారు. ఇక నేటితో లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ముగిసింది. దీనిపై మంత్రి సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఆస్ట్రేలియా పర్యట నపై పలు ఆసక్తికర విషయాలు తెలియజేశారు. యూనివర్సిటీలు, ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులను కలిశానని... ఎన్నో విషయాలను నేర్చుకున్నానని లోకేష్ వెల్లడించారు.

**లోకేష్ ట్వీట్...**

'ఆస్ట్రేలియాలో నాలుగు నగరాల్లో జరిగిన నా 7 రోజులు పర్యటన ఇంతటితో ముగిసింది. యూనివర్సిటీలు, ప్రముఖ పరిశ్రమలు, భారత్ – ఆస్ట్రేలియా మండళ్లు, సముద్ర ఆహార సంస్థలు, క్రీడా కేంద్రాలు ప్రతి చోటా చాలా విషయాలు నేర్చుకున్నాను. $2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతున్న ఈ సమయంలో, మన శ్రామిక శక్తి మరింత బలోపేతం చేయడానికి ఉన్న అవకాశలు పరిశీలించాను. పరిశోధన, అభివృద్ధి నైపుణ్యాలు పెంపొందించు కోవడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాను. క్రీడలను కూడా ఆర్థికాభివృద్ధి దిశగా తీసుకెళ్లే పెద్ద అవకాశంగా నేను చూస్తున్నాను. ఈ పర్యటన నుంచి ఎన్నో కొత్త అనుభవాలు, ఆలోచనలు తీసుకువెళ్తున్నాను. ఇవి త్వరలో ఆంధ్రప్రదేశ్‌కు ఉపయోగపడే భాగస్వామ్యాలుగా మారతాయని నమ్ముతున్నాను' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

## ఉద్యోగుల జీతాల చెల్లింపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు




**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అక్టోబరు జీతాల చెల్లింపుపై తెలంగాణ ప్రభుత్వం శనివారం కీలక ఉత్తర్వులు విడుదల చేసింది. ఆధార్ లింక్ చేయని ఉద్యోగులకు జీతం చెల్లించొద్దని సర్కార్ నిర్ణయం తీసుకుంది. IFMIS పోర్టల్‌లో ఆధార్ వివరాలు అప్‌డేట్ చేయకపోతే అక్టోబరు జీతం కట్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని రేవంత్‌రెడ్డి సర్కార్ స్పష్టం చేసింది. అక్టోబరు 25వ తేదీ అర్ధరాత్రి లోపు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి అని తేల్చిచెప్పింది. ట్రెజరీ, వర్క్స్ అకౌంట్స్, పే అండ్ అకౌంట్స్, ప్రభుత్వ శాఖలు, యూనివర్సిటీలు, కార్పొరేషన్లు, సొసైటీలు అందరూ పాటించాలని కాంగ్రెస్ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఆధార్ లింక్ చేయని వారి అక్టోబరు జీతాలు నిలిపివేయాలని ఆదేశించింది. ఈ సర్క్యులర్‌పై ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా సంతకం చేశారు. ఈ ఆదేశాల ఉల్లంఘనపై తీవ్రంగా వ్యవహరిస్తామని తెలంగాణ ప్రభుత్వం హెచ్చరించింది.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ఉమీద్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి

**- వక్ఫ్ ఆస్తులను కాపాడటం... ప్రతీ ముతవల్లి, కమిటీ సభ్యుని బాధ్యత - డిసెంబర్ 6 లోపు వక్ఫ్ ఆస్తుల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి - రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశాం : ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్**



**విజయవాడ, (రాజధాని వార్తలు):** నూతనంగా అమల్లోకి వచ్చిన ఉమీద్ యాక్ట్ ప్రకారం, రాష్ట్రంలోని అన్ని వక్ఫ్ ఆస్తులు, మసీదులు, దర్గాలు, మదరసాలు తప్పనిసరిగా డిజిటల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వక్ఫ్ సంస్థల నిర్వాహకులకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పిలుపునిచ్చారు. ప్రతి వక్ఫ్ సంస్థ తమ జిల్లాలోని ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్ కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన పత్రాలతో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఉమీద్ పోర్టల్ ద్వారా వక్ఫ్ ఆస్తుల వివరాలు, ఆక్వాఫ్ జాబితా, కొత్త వక్ఫ్ రిజిస్ట్రేషన్, ఆక్వాఫ్ రిజిస్టర్ నిర్వహణ, ముతవల్లి ఖాతాల సమర్పణ, ఆడిట్ రిపోర్ట్ ప్రచురణ, మరియు వక్ఫ్ బోర్డు సమావేశాల నిర్ణయాలు, విధానాలు, నిర్ణయాల ప్రచురణ సమగ్రంగా నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. ఈ పోర్టల్‌లో నమోదు చేయబడిన ఆస్తుల వివరాలు ప్రభుత్వ డేటాబేస్‌లో భద్రపరచబడతాయని తెలిపారు. తద్వారా వక్ఫ్ భూములపై అక్రమ ఆక్రమణలు, మోసపూరిత రిజిస్ట్రేషన్లు అరికట్టబడతాయని స్పష్టం చేశారు. నమోదు కాని వక్ఫ్ ఆస్తులు చట్టపరంగా వివాదాస్పద భూములుగా పరిగణించబడతాయని వాటికి వక్ఫ్ బోర్డు నుండి రక్షణ లేదా సహాయం లభించదని అన్నారు. పూర్వీకులు వక్ఫ్ ఆస్తులు ఉమ్మత్‌కు ఇచ్చిన పవిత్ర అమానత్ అని, వాటిని కాపాడటం ప్రతి ముతవల్లి, కమిటీ సభ్యుని ధార్మిక మరియు చట్టబద్ధ బాధ్యత అని గుర్తు చేశారు. ఉమీద్ పోర్టల్‌లో నమోదు చేయడం మన సమాజ భవిష్యత్తును కాపాడే కర్తవ్యమని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వక్ఫ్ సంస్థలు 2025 డిసెంబర్ 6లోపు తమ ఆస్తుల నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. దీని కొరకు మే నెలలోనే రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశామని తెలిపారు. నమోదు ప్రక్రియలో ఎవరికైనా ఏమైనా సందేహాలు ఉన్నా, ఏదైనా సహాయం కావాలన్న హెల్ప్ లైన్ నెంబర్ +919490044933 కు సంప్రదించాలని కోరారు.

# జాతీయ సమైక్యతకు స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

**- ప్రజలంతా జాతీయ ఐక్యతా భావంతో మెలగాలి - 31 అక్టోబర్ నుంచి నవంబర్ 25 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు - కేంద్ర క్రీడలు, యువజన సంక్షేమం, మై భారత్ రాష్ట్ర సంచాలకులు భారత్, ఎన్టీఆర్ జిల్లా యువజన అధికారి సుంకర రాము**




**విజయవాడ, (రాజధాని వార్తలు):** జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్దార్ @ 150 లో భాగంగా దేశవ్యాప్తంగా అతిపెద్ద ప్రచార యాత్ర డిజిటల్ దశను ప్రారంభించటం గర్వంగా ఉందని కేంద్ర క్రీడలు, యువజన సంక్షేమం, భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము తెలిపారు. నగరంలోని స్థానిక మై భారత్ ఆఫీస్ లక్ష్మిపతి నగర్ ఆటోనగర్ నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శనివారం జిల్లాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మై భారత్ భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము మాట్లాడుతూ భారత చరిత్రలో ఇంతకుముందెన్నడూ లేనివిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన 31 అక్టోబర్ నుంచి నవంబర్ 25 వరకు అతి పెద్ద ప్రచారయాత్ర నిర్వహించడం జరగుతుందన్నారు. యువతలో ఐక్యత, దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా అక్టోబర్ నెలలో దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాలు, జిల్లాలలో సర్దార్ @ 150 యూనిటీ మార్చ్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం రెండు పాదయాత్రలు త్వరలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా (భారత ఉక్కు మనిషి) గా భారతీయ ఐక్యతను చాటి చెప్పే విధంగా ఆయన చేసిన త్యాగాలను మరువలేమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి చిన్ని మాట్లాడుతూ ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్‌లో భాగంగా స్థానిక సంస్కృతి, వైవిధ్యాలను ప్రతిబింబించే విధంగా పట్టణాలు, గ్రామాలలో ఈ నెల 31 నుండి నవంబర్ 25 వరకు పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా యోగా, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, మత్తు రహిత భారత ప్రతిజ్ఞలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచారయాత్రలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శన నిర్వహిస్తామని, స్వచ్ఛత డ్రైవ్‌లు, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్, ఎన్ఎస్ఎస్ యువత చురుకుగా పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో బిజెపి డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కె గణేష్ బిజెపి సీనియర్ లీడర్ పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ ప్రజా ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వై.యస్.ఆర్ సీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చింతారెడ్డిపాళెంలోని నెల్లూరు రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ఈ నెల 28వ తేదీన ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గ కేంద్రంలో జరిగే ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం దర్గామిట్టలోని బారా షాహీద్ దర్గా దగ్గర నుంచి నెల్లూరు రూరల్ ఎం.ఆర్.ఓ



కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత మలిరెడ్డి కోటారెడ్డి, లక్ష్మీ సునంద, మొయిళ్ళ గౌరీ తదితరులు పాల్గొన్నారు.




# కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వేకువజామున కర్నూలులో జరిగిన బస్సు ప్రమాద ఘటన నన్ను తీవ్రంగా కలిచి వేసింది.
ఈ ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి. శాసనమండలి సభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్.

# సీబీసీ ఆధ్వర్యంలో జీవిఆర్ & ఎస్ మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత అవగాహన కార్యక్రమం





**గుంటూరు, (రాజధాని వార్తలు):** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో గుంటూరులోని గోగినేని వెంకటేశ్వరరావు & శైలజ (జీ.వి.ఆర్.ఎస్) మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత అవగాహన, స్వచ్ఛోత్సవ్-2025 మరియు మొక్కలు నాటే కార్యక్రమాలను ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో స్వచ్ఛత అలవాట్లను అలవరచుకోవాలని విద్యార్థులకు సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రమేష్ చంద్ర పిలుపునిచ్చారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమాలకు మహిళా విద్యార్థులు ప్రచారకర్తలుగా బాధ్యత వహించాలని ఆయన సూచించారు. నిర్లక్ష్యంగా పారేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రపంచ వ్యాప్తంగా మానవాళికి ఎలా పెను సమస్యగా మారాయో రమేష్ చంద్ర వివరించారు. స్వచ్ఛతే సేవ -2025 కింద గ్రామీణ స్థాయిలో వ్యర్థాల వర్గీకరణను ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో సరిగా వేరుచేయని వ్యర్థాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. మహిళల భద్రత, పరిశుభ్రత, సౌకర్యాలను పెంపొం



దించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి స్థాయిలో చర్యలు తీసుకుంటోందని రమేష్ చంద్ర తెలిపారు. పాఠ్యఅంశాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు స్వచ్ఛోత్సవ్-2025 కార్యక్రమంలో సీబీసీ బహుమతులను అందజేసింది. ఈ సందర్భంగా శ్రీ రమేష్ చంద్ర విద్యార్థులను స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. "అమ్మ పేరిట ఒక మొక్క" కార్యక్రమం కింద కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.జెమీమా, అధ్యాపకులు జె.క్రాంతి, జి.నాగరాజు, విద్యార్థినులు కూడా స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెన్నానది పొర్లుకట్టను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**- తుఫాన్లను దృష్టిలో పెట్టుకొని పెన్నా నది పొర్లుకట్టల పటిష్టతకు చర్యలు - పొర్లుకట్టల తాత్కాలిక మరమత్తు పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి - సాగునీటి సంఘ అధ్యక్షులు, గ్రామ నాయకులు కరకట్టల మరమత్తులను పర్యవేక్షించాలి**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పెన్నానది పరివాహక ప్రాంతాలకు రక్షణగా వున్న పొర్లు కట్టల తాత్కాలిక మమత్తులకు నిధులు కేటాయించి మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బురదను సైతం లెక్క చేయకుండా బుచ్చిరెడ్డి పాళెం మండలం జొన్నవాడ సమీపంలోని బాపనపాడు గ్రామం వద్ద ఇటీవల పడ్డ వర్షాలకు కోతకు గురైన కరకట్టను ఆమె పరిశీలించారు. 2021 లో పెన్నానదికి భారీ వరదలు వచ్చిన సందర్భంగా బాపనపాడు వద్ద పొర్లుకట్టకు గండి పడ్డ విషయాన్ని స్థానికులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ వరదల కారణంగా గండ్లు పడి ఊళ్లకు ఊళ్లు ముంపుకు గురైన గతనుభవాలు పునరావృత్తం కాకూడదన్న ఉద్దేశంతోనే కోవూరు నియోజకవర్గ పరిధిలోని పెన్నా పరివాహక ప్రాంత పొర్లు కట్టలకు తాత్కాలిక మరమత్తులు చేపట్టామన్నారు. ఈ నెల 28 న భారీ తుఫాను వస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యలో రేపటి నుంచే మర్మత్తుల పనులు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో కరకట్టల గండ్లు పూడ్చే పనులు నాసిరకంగా చేయబట్టే నేడు ఈ పరిస్థితి వచ్చిందనన్నారు. 15 లక్షలు వెచ్చించి చేయనున్న బాపనపాడు, మినగల్లు పొర్లుకట్టల తాత్కాలిక మమర్మత్తులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి రెడ్డి సూచించారు. సాగునీటి సంఘ అధ్యక్షులు, గ్రామ నాయకులు కరకట్టల మరమత్తు పనులను పర్యవేక్షించాలని ఆమె పేర్కొన్నారు. బలహీనంగా వున్న పొర్లుకట్టలతో పెన్నా నది పరిసర గ్రామాలకు ముప్పు వుందని ప్రభుత్వం దృష్టికి తేగానే స్పందించి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. అభివృద్ధి, సంక్షేమాలతో పాటు ప్రజల క్షేమం కోరే మానవతావాదిగా ఆమె సిఎం చంద్రబాబు నాయుడు గారిని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, కాగులపాడు సర్పంచ్ సురేష్, స్థానిక నాయకులు శంకర్, ప్రసన్నకుమార్ రెడ్డి, సుధాకర్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల గోడు వింటుంటే గుండె తరుక్కుపోతోంది

**- ఇలాంటి పరిస్థితి మరెవరికీ రాకూడదు - కర్నూలు బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి ఎంపీ వేమిరెడ్డి పరామర్శ - బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది - నా తరపున 5 లక్షలు ఆ కుటుంబానికి అందిస్తా - చనిపోయిన వారిని తీసుకు రాలేము. కానీ ఆ కుటుంబానికి అండగా ఉంటాము**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందిన వింజమూరు మండలం గోళ్లవారిపల్లెకు చెందిన గోళ్ల రమేష్ కుటుంబ సభ్యుల బాధ వింటే గుండె తరుక్కుపోతోందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రమాదంలో మృతి చెందిన రమేష్ తండ్రి మాల కొండయ్యను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదంలో రమేష్, భార్య అనూషతో పాటు ఇద్దరు చిన్నారులు కూడా మృతి చెందటం కలచి వేసిందని చెప్పారు. ఇలాంటి పరిస్థితి మరెవరికీ రాకూడదు అని అన్నారు. కోల్పోయిన వ్యక్తిని తిరిగి తీసుకురాలేమని కానీ ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా తప్పకుండా తాము సహాయం చేసేందుకు ముందుంటామని వెల్లడించారు. మాల కొండయ్యను చూస్తుంటే గుండె బరువెక్కుతోందని చెమర్చిన కళ్ళతో చెప్పారు. ప్రభుత్వం కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటుందని స్పష్టం చేశారు.
బాధిత కుటుంబానికి తాము ఆర్థిక సహాయం చేయగలమని, కానీ ఆ కుటుంబానికి మానసిక ధైర్యం ఊరి ప్రజలు అందించాలన్నారు. బస్సు యాజమాన్యాలు ఇలాంటి విషయంలో తప్పకుండా దృష్టి సారించాలన్నారు. బస్సుల ఫిట్నెస్, డాక్యుమెంట్స్, అనుమతులు తప్పకుండా ఉండాలన్నారు. నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఉదయగిరి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాను అన్నిరంగాల్లో అగ్రపథంలో నిలుపుదాం

## - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి - జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి ఆనంతో కలెక్టర్ సమావేశం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అన్ని రంగాల్లో జిల్లాను అగ్రపథంలో నిలిపేందుకు అందరం కలిసి కృషి చేద్దామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నూతన కలెక్టర్ హిమాన్షు శుక్లాకు సూచించారు. శుక్రవారం నెల్లూరు సంతపేటలోని దేవాదాయ శాఖా మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే గత ఐదు రోజులుగా జిల్లాలో కురిసిన భారీవర్షాల ప్రభావం, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకున్న తక్షణ చర్యల వివరాలను కలెక్టర్ మంత్రికి వివరించారు.

ముఖ్యంగా భారీ వర్షాల నేపథ్యంలో సోమశిల ప్రాజెక్ట్, తాగునీటి సరఫరా, విద్యుత్ అంతరాయం లేకుండా తీసుకున్న చర్యలు, ఎప్పటికప్పుడు డ్రైన్స్ పూడికతీ యడంతో వాహనదారులు, పాదచారులకు ఎటువంటి ఇబ్బం దులు కలుగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వ యంతో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆనం కలెక్టర్‌కు సూచించారు.

# దారకానిపాడు ఘటన బాధితులను పరామర్శించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

## - బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని వెల్లడి
## - తన వంతుగా 2 లక్షల ఆర్థిక సహాయం అందించిన విపిఆర్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గుడ్లూరు మండలం దారకానిపాడులో జరిగిన హత్యోదంత బాధితులకు అండగా ఉంటామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తిరుమలశెట్టి భార్గవ్‌ను పరామర్శించారు. భార్గవ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అతని కుటుంబ సభ్యులకు 2 లక్షల ఆర్థిక సహాయం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. తిరుమలశెట్టి లక్ష్మీనాయుడుని హత్య చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదన్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక సహాయం, భూమి అందజేసినట్లు చెప్పారు. పరామర్శలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో కెల్లా రక్తదానం గొప్పది...చెందోడులో రక్తదాన శిబిరం






**గుంటూరు, (రాజధాని వార్తలు):** అన్ని దానాలలో కెల్లా రక్తదానం గొప్పదని ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. గూడూరు కోట మండలం చెందోడు గ్రామంలో శుక్రవారం విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు వారి సతీమణి ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని చెందోడు గ్రామానికి చెందిన యువ నాయకులు వాకా. విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ముప్పవరపు వెంకటేశ్వరరావు ముప్పవరపు ఆదిలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజల్వన చేశారు.నెల్లూరు నోవా బ్లడ్ బ్యాంక్ వారిచే రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. నోవా బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి బీనామోల్డ్ కురియన్ నేతృత్వంలో రక్తదాతలను పరీక్షించి వారి నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రక్తం ఎంతో అవసరమని తమ ఫౌండేషన్ ప్రారంభించి 18 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మా తండ్రి తల్లి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మా ఫౌండేషన్కు జాతీయస్థాయిలో ప్రజాసేవ రత్న పురస్కారం అందుకున్నామని ఈ క్రమంలో మా ఫౌండేషన్ వెంకటేశ్వరరావు గారి ద్వారా ప్రభుత్వ పెన్షన్ దానితోనే 10500 సేవా కార్యక్రమాలు నిర్వహించి పాత నెల్లూరు జిల్లా స్థాయిలో గుర్తింపు అందుకున్నామన్నారు.

శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో కోట వాకాడు చిట్టమూరు మండలాల నుంచి రక్త దాతలు సుమారు 40 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణకు నోవా బ్లడ్ బ్యాంకు వారు శివాజీ చిత్రపటం మెమొంటోను అందించి దృశ్శాలువాతో సత్కరించారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన రక్త దాతలకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ప్రతి రక్తదాతకు సర్టిఫికెట్లను అందజేసి బహుమతిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్‌తో పాటు కార్యదర్శి ఎం విజయలక్ష్మి ఎం ధరణి ఎం. వెంకటేశ్వర్లు గూడలి బూత్ కన్వీనర్ ధనయ్య, స్థానిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చల్లా పుట్టయ్య, మేకల హేమంత్ రక్తదాతలు పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు దుర్ఘటన కలచి వేసింది : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, (రాజధాని వార్తలు):** కర్నూలు శివార్లలోని చిన్న టేకూరు వద్ద ఈ రోజు తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో దాదాపు 20 మంది సజీవ దహనం కాగా అందులో ఒకే కుటుంబానికి చెందిన 4 గురు వింజమూరు మండల వాసులు మృత్యువాత పడడం పట్ల ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులు అర్పిస్తూ బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.. ప్రమాదానికి గల కారణాలను పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ వేమిరెడ్డి

## - ప్రమాదంలో నెల్లూరు జిల్లా వాసులు మృతి చెందడం విచారకరం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలో చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం తీవ్రంగా కలచి వేసిందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రమాదంలో ఇప్పటివరకు 22 మంది మృత్యువాత పడటం ఆవేదనకు గురిచేసిందని, అందులో నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన రమేష్, అనూషతో సహా ఇద్దరు చిన్నారులు మృతి చెందటం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ప్రమాదంలో ప్రయాణికులు సజీవదహనమైన విషయం హృదయవిదారకమని చెప్పారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల పట్ల ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యసహాయం అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారని చెప్పారు.

# అక్టోబర్ 31న వి ఎస్ యూ యూనిటీ మార్చ్ 'ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్' పోస్టర్లను ఆవిష్కరించిన వీసీ ఆచార్య శ్రీనివాసరావు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి యూనివర్సిటీలో సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి ("సర్దార్@150") ఉత్సవాలను పురస్కరించుకుని, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సమైక్య పాదయాత్రకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా, విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో "ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్" సమైక్య పాదయాత్ర గోడపత్రాలను (పోస్టర్లను) వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్" స్లోగన్‌తో, "వాక్ ఫర్ యూనిటీ, వాక్ ఫర్ భారత్!" అనే పిలుపుతో ఈ జిల్లా స్థాయి యూనిటీ మార్చ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్దార్ వల్లభభాయి పటేల్ దార్శనికతను స్మరించుకుంటూ, 'ఒక దేశం, ఒకే దృక్పథం' అనే భావనను ప్రతిబింబించేలా ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సమైక్య పాదయాత్ర అక్టోబర్ 31, 2025 (శుక్రవారం) ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు నెల్లూరులోని వీఆర్‌సి గ్రౌండ్ నుండి వేదాయపాలెం వరకు జరగనుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, మరియు నగర పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత, కోవూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న, జిల్లా యువజన అధికారి మహేందర్ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, ఆచార్య అందే. ప్రసాద్, ఆచార్య సుజాస్ నాయర్ డాక్టర్ ఎస్ బి.సాయినాథ్, డాక్టర్ వై. విజయ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆనంతో సమావేశమైన 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ లంకా దినకర్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పర్యటనలో భాగంగా నేడు 20 సూత్రాల కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి నివాసానికి చేరుకొని మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ విజన్ 2047 అమలులో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగా అమలు చేయనున్న పలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సమావేశంలో రాష్ట్రంలో అమలు జరుగుతున్న జాతీయ ఆహార భద్రత చట్టం, పూర్తి కావలసిన ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సూచికలు, పీఎం ధన ధాన్య కృషి యోజన ప్రయోజనాలు అమలు కావలసిన నాలుగు జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలు మరియు నూతన దేవాలయాల నిర్మాణం కోసం మరియు పునర్నిర్మాణం కోసం నిధులు తదితర అంశాలపై విపులంగా వీరిరువురి మధ్య చర్చ జరిగింది.

# సంపాదకీయం

## పర్యావరణ స్వచ్ఛత ధార్మిక కర్తవ్యం

నింగిలో కాంతి పుంజాలు, ఆకాశాన్ని బద్దలు కొట్టే శబ్దరావాలు... దీపావళి నడి రేయి.. అయినా ఎడతెగని టపాసుల మోతలు... నిద్ర పట్టడం లేదు, విసుగు కమ్మేస్తోంది. సమీపంలో ఉన్న ఒక పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేశాను. 'అర్ధరాత్రి దాటిపోయింది. టపాకాయలు ఇంకా పేలుతూనే ఉన్నాయి. సుప్రీం కోర్టు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్య తీసుకుంటారా?' ఆవలివైపు నుంచి అలసట ధ్వనిస్తున్న గొంతు వినిపించింది: 'మా ప్రయత్నం మేము చేస్తున్నాం, అయితే ప్రజలు మా మాట వినడం లేదు'. ఆ రాత్రి డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పట్ల జాలి కలిగింది. పౌరులు లెక్క చేయనప్పుడు, రాత్రి పది తరువాత టపాసులు కాల్చకూడదన్న కోర్టు ఆదేశాన్ని వారు ఎలా అమలుపరచగలరు? మరుసటి ఉదయం యథావిధిగా, చెంతనే ఉన్న ఒక ఉద్యానవనంలో వ్యాహ్యాళికి వెళ్లాను. చల్లనిగాలి, కాదు, విషతుల్య వాయువును శ్వాసిస్తూ నడుస్తున్నాను. శరదృతువు ఉదయం సూర్యకాంతి స్థానంలో దట్టమైన, నల్లని పొగమంచు! క్రితం రాత్రి కొంత మంది ఆనందోత్సాహాల అనివార్య పర్యవసానమది, ఎంతో మంది ఇతరులకు భరింపరాని యాతన, సందేహం లేదు. భారతదేశ రాజధాని, ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాలలో ఒకటిగా ఉన్నది! ఇందుకు జవాబుదారీ ఎవరు? అక్టోబర్ నుంచి జనవరి మధ్యనాళ్ల దాకా న్యూఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయి దాటడం కద్దు. అందునా దీపావళి పండుగ రోజుల్లో గాలి నాణ్యత మరింత అధ్వానమైపోతోంది. శ్వాసకోశ వ్యాధులు మరింత తీవ్రమవుతాయి. ఆ రోగాలు లేనివారు సైతం విషపూరిత గాలిని పీల్చి అనారోగ్యం కోరల్లో చిక్కుకోవడం పరిపాటి. దీపావళి పండుగ సందర్భంలో టపాసులపై నిషేధాన్ని ఎత్తివేయాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఎందుకు నిర్ణయం తీసుకున్నది? 'విరుద్ధ ఆసక్తుల' మధ్య సమతుల్యతకు గౌరవనీయ న్యాయమూర్తులు చిత్తశుద్ధితో ప్రయత్నించారా? లేక బాణసంచాపై ఆంక్షలు 'హిందూ మనోభావాల'ను వ్యతిరేకించడమేనని వాదిస్తున్న వారిని అనునయించేందుకే సర్వోన్నత న్యాయస్థానం ఆ నిర్ణయం తీసుకున్నదా? తనపై గర్హనీయమైన బూటుదాడికి కారణమైన (విష్ణువు ప్రతిమపై) స్వీయ వ్యాఖ్యలకు సీజేఐ ఇప్పటికే హిందుత్వవాదుల నుంచి తీవ్ర విమర్శల నెదుర్కొంటున్నారు. తన శత్రువులతో శాంతి పడేందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారా? 'గ్రీన్ క్రాకర్స్' (ఈ పదం ఒక విరోధాభాసాలంకారం)ను ఆమోదించడం సమర్థనీయమేనా? దీపావళి వేడుకలు, పర్యావరణ పరిరక్షణకు అదొక మధ్యేదారి అని భావించారా? న్యాయమూర్తుల ఉద్దేశం ఏమైనప్పటికీ మరింత బాణసంచాకు అనుమతినివ్వడం టపాసులను మరింత నిర్భయంగా కాల్చేందుకే పౌరులను పురిగొల్పింది. టపాకాయల తయారీదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఢిల్లీ ప్రభుత్వం తాము నిర్దేశించిన నిబంధనలను అమలు పరచగలదని సర్వోన్నత న్యాయమూర్తులు ఆశించారా? ఢిల్లీ ప్రభుత్వం తన పక్షపాత వైఖరిని నిస్సిగ్గుగా బయటపెట్టుకున్నది. 27 ఏళ్ల 'వనవాసం' అనంతరం బీజేపీ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో అధికారంలోకి వచ్చింది. టపాకాయల ఆనందోత్సాహాలను ఢిల్లీ వాసులకు మళ్లీ ఇస్తామనేది బీజేపీ ఇచ్చిన హామీలలో ఒకటి. మురుగునీటి పారుదల సదుపాయాలను మెరుగుపరచడం, రోడ్లపై కొండలుగా పేరుకు పోతున్న చెత్తా చెదారాన్ని తొలగించడం మొదలైన తక్షణ కర్తవ్యాలను నిర్వహించడానికి బదులు 'దీపావళి' టపాసుల వేడుక సంప్రదాయాన్ని పునరుద్ధరించేందుకు అధికారంలో ఉన్నవారు దృఢంగా నిర్ణయించుకున్నారు. దీపావళి పండుగ రోజుల్లో టపాసులు పేల్చడం 'ఒక సాంస్కృతిక వేడుక' అని ముఖ్యమంత్రి రేఖా గుప్తా అభివర్ణించారు. మంచిదే. అయితే ప్రజల ఆరోగ్యానికి వాటిల్లే హాని విషయమేమిటి? బాణసంచాను నిషేధించడం ద్వారా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరించిందని బీజేపీ పదే పదే ఆరోపించింది. ఇదొక ప్రమాదకరమైన వాదన. అత్యంత ప్రధానమైన ప్రజారోగ్యం అంశాన్ని మతంతో ముడిపెట్టేందుకు ఉద్దేశించిన వాదన అది. మొరటు మెజారిటేరియన్ రాజకీయాలకు అదొక తార్కాణం. ఇటువంటి అహేతుక జనాకర్షక కథనాల కారణంగా ప్రతిపక్షాలు ఆత్మరక్షణలో పడిపోయాయి. నిర్మల పర్యావరణం కంటే మతపరమైన బుజ్జగింపే ఎక్కువ ఓట్లు తీసుకువస్తుంది మరి. బాణాసంచా కాల్చడమనేది దీపావళి వేడుకల్లో అంతర్భాగమని చెప్పేందుకు చారిత్రక సాక్ష్యాధారాలు లేవు. మన పెద్దలు, పూర్వీకులు దీపావళిని వెలుగుల పండుగగా చూశారేగానీ చెవులు చిల్లులు పడే శబ్దహేలగా ఎవరూ పరిగణించలేదు. దీపకాంతుల దృశ్యం భవిష్యత్తుకు భరోసానిచ్చే ఆశాజ్యోతిగా భావించడం పరిపాటి. బాణసంచా తయారీ ఇటీవలి కాలంలోనే వందల కోట్ల వ్యాపారమై పోయింది. వినియోగదారు మతతత్వం ఆ వ్యాపారానికి తోడయింది. దీంతో మతపరమైన ప్రతి సందర్భమూ ఒక మహావేడుకగా పరిణమించింది. వ్యాపారానికి అతీతమైనది ఏదీ లేకుండా పోయింది. సరే, ఓటు బ్యాంకు రాజకీయాలు మతపరమైన భావోద్వేగాలను సంతృప్తి పరచడానికి ప్రాధాన్యమివ్వ సాగాయి. బక్రీద్ పండుగనాడు మేకలను వధించేందుకు ముస్లింలకు అనుమతినిస్తున్నప్పుడు, దీపావళి రోజుల్లో హిందువులకు తమ ఇష్టానుసారం బాణసంచాను కాల్చేందుకు అనుమతి ఎందుకు ఇవ్వకూడదు? ఇదొక అతార్కిక వాదన. తార్కికతపై భావోద్వేగాలు గెలిచినప్పుడు ఇటువంటి అర్థం పర్థం లేని వాదనలు వస్తాయి. ఇది, మనకు మనమే హాని చేసుకోవడమే.

# శ్రీసిటీలో 'నిట్టన్ ఇండియా' అదనపు ఉత్పత్తి కేంద్రం






**శ్రీసిటీ ప్రతినిధి, (రాజధాని వార్తలు):** శ్రీసిటీలోని జపాన్‌కు చెందిన నిట్టన్ వాల్వ్ కంపెనీ లిమిటెడ్ అనుబంధ సంస్థ నిట్టన్ ఇండియా టెక్ పరిశ్రమ అదనపు ఉత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. హ్యుందాయ్, హెూండా, టయోటా, అశోక్ లేలాండ్, రాయల్ ఎన్ఫీల్డ్, యమహా, హెచ్ ఎం ఎస్ ఐ వంటి ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలకు వాల్వ్‌లు సరఫరా చేస్తున్న నిట్టన్ ఇండియా, ఈ విస్తరణతో వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 12 మిలియన్ నుండి 24 మిలియన్ ఇంజిన్ వాల్వ్‌లకు పెంచింది. ఈ సందర్భంగా నిట్టన్ ఇండియా టెక్ మేనేజింగ్ డైరెక్టర్ యంగ్ ఓ కో మాట్లాడుతూ, నిట్టన్ కంపెనీలో 2018 అక్టోబర్‌లో ప్రారంభమైన తన ప్రయాణాన్ని, లక్ష్యాన్ని గుర్తు చేసుకుంటూ, సంస్థ అభివృద్ధిలో ఇదొక మైలురాయి అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత విస్తరించే దిశగా ముందుకు సాగుతాం అన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సుందర్ మాట్లాడుతూ, నిట్టాన్ బృందానికి అభినందనలు తెలిపారు. నిట్టన్ నాణ్యమైన ఉత్పత్తులు తమ సంస్థ హ్యుందాయ్ విజయంలోనూ కీలక భాగస్వామిగా మారిందని కితాబిచ్చారు. ఈ విస్తరణ భారత దేశంలో తమ సంస్థ ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుందని జపాన్ నిట్టన్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ లీ తై హ్వాన్ పేర్కొన్నారు. తమ బృందం కృషి, మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌కు ఇది నిదర్శనం అన్నారు.

నిట్టన్ టీమ్‌ను అభినందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి , 2014లో శ్రీ సిటీలో ఏర్పాటైన నిట్టన్ కంపెనీ, నాణ్యత ప్రమాణాలకు పెద్దపీట వేస్తూ బలమైన ముద్రను చాటుకుందని తన ప్రకట నలో పేర్కొన్నారు.

ఈ విస్తరణ ప్రపంచ స్థాయిలో కంపెనీ ప్రతిష్ఠను మరింత పెంచుతుందన్నారు. వేడుకగా సాగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిట్టన్ గ్రూప్ ప్రముఖులు టెరుఆకి ఆండో, యుమికో షిండో, చో సియంగ్ హ్యున్, రో యూన్ హెూ తదితరులు పాల్గొన్నారు. కాగా, నూతన ప్లాంట్ సుమారు 7 ఎకరాల్లో 7,350 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. సంస్థ మొత్తం పెట్టుబడి 257 కోట్లకు పెరిగింది. ఉద్యోగుల సంఖ్య 270 నుంచి 370కి పెరిగి, స్థానిక ఉపాధి అవకాశాలను పెంపొందించింది.

# మరిడమ్మ ఆలయంలో హైకోర్ట్ న్యాయమూర్తి కుటుంబం పూజలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మాందేతి సీతారామ మూర్తి కుటుం బం శుక్రవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. కుటుంబ సమేతంగా దేవస్థానమునకు విచ్చేసిన వారికి ఆలయ కార్యనిర్వాహనాధికారి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఘనంగా ఆలయ మర్యాదల చొప్పున ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం న్యాయ మూర్తి కుటుంబం మరిడమ్మ అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రాలతో ఆలయ అర్చకులు పండిత ఆశీర్వాదం అందించి అమ్మవారి శేష వస్త్రములు, అమ్మవారి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ పూజల్లో న్యాయమూర్తి కుటుంబం వెంట పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి జి.చంద్ర మల్లేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

# "కోటి సంతకాలతో ప్రజా ఉద్యమం

## - మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య





**ఓజిలి, (రాజధాని వార్తలు):** ఓజిలి మండలంలోని గ్రద్దగుంట గ్రామంలో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం గ్రద్దగుంట సర్పంచ్ ప్రసాద్ ఆద్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చారని నాడు-నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలు మార్చారని కొనియాడారు. చంద్రబాబు పరిపాలన మోసపూరితంగా సాగుతుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పంగనామాలు పెట్టారని ఆరోపించారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కేంద్రంతో పోరాడి 17 మెడికల్ కళాశాలను తీసుకువస్తే, వాటిని కుట్రపూరితంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కుట్రపూరిత పన్నాగం పన్నుతున్నారని. పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసేందుకు తెగబడుతున్నారని మండిపడ్డారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన 17 మెడికల్ కళాశాలలను నేటి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూస్తోందని అందుకు వ్యతిరేకంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైయస్సార్సీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి, నాయు డుపేట ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి, వైయస్సార్సీపీ ఓజిలి మండల సీనియర్ నాయకులు ప్రభాకర్ రాజు, గద్దగుంట సర్పంచ్ ప్రసాద్, వైఎస్ఆర్సీపీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయాలు, స్నాన ఘట్టాల వద్ద సదుపాయాలు, పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి

## - అధికారులను ఆదేశించిన జెసి నిషాంతి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** కార్తీక మాసం నేపథ్యంలో జిల్లాలో శివాలయాలకు భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు, నది, సముద్ర స్నాన ఘట్టాల వద్ద వసతులను కల్పించడంతోపాటు భద్రతా చర్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయా దేవాలయాల కార్యనిర్వహక అధికారులను, పోలీస్, రెవెన్యూ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి ఆదేశించారు. కలెక్టరేట్‌లో పోలీస్, దేవాదాయ ధర్మాదాయ, తాసిల్దార్లు ఎంపీడీ వోలతో భక్తుల భద్రతపై శుక్రవారం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా శివ భక్తులు భక్తిశ్రద్ధలతో శివరాధన చేస్తారని కార్తీక మాసంలో నదీ, సముద్ర స్నానం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని కాబట్టి నది స్నాన ఘట్టాలు, సముద్రస్నానతీరం వద్ద సైనింగు బోర్లు ఏర్పాటు, నదీ గర్భంలోనికి ప్రవేశించకుండా బార్కేడింగ్ వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా శివాలయాలలో క్యూ లైన్‌లు ఏర్పాటు చేసి భక్తులందరికీ శివుని దర్శన భాగ్యం కలిగించి తీర్థప్రసాదాలు స్వీకరించే ఏర్పాటులను చేపట్టాలన్నారు. ముఖ్యంగా పంచారామాలలో ఒకటైన ద్రాక్షారామం, జిల్లాలో ప్రముఖమైన కుండలేశ్వరం, అంతర్వేది, మురమళ్ళ వంటి ప్రధాన ఆలయాల వద్ద భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల భద్రతే ప్రధాన ధ్యేయంగా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. భక్తులకు భక్తిశ్రద్ధలతో కూడిన ప్రవచనాలు, నైతిక విలువలు పెంపొందించే దిశగా శివాలయాలలో ఈ కార్తీకమాసంలో వేద పండితుల ప్రవచనాలను ఏర్పాటు చేయాలని దేవాదాయ ధర్మా దాయ శాఖ అధికారులు ఆమె ఆదేశించారు. ముఖ్యంగా నవంబర్ 5 కార్తీక పౌర్ణమి, ప్రతి సోమవారం శివారాధన కార్యక్రమానికి సంబంధించి మరింత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ, ఈవోలు భవాని పోలీస్ ఉన్నతాధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు, డిపిఓ శాంతి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# "ర్యాలీ విజయవంతానికి కాకాణి పూజిత పిలుపు"







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించిన ర్యాలీ పోస్టర్‌ను సర్వేపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించిన రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత. ఈ నెల 28వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు వెంకటాచలం మండల కేంద్రంలోని సర్వేపల్లి క్రాస్ రోడ్డు నుండి ఎమ్మార్వో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి, వినతి పత్రం సమర్పించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి రేపటి భావితరాలకు వైద్య విద్యను దూరం చేస్తుంది. కూటమి ప్రభుత్వం నిర్ణయాల వల్ల పేదలకు వైద్యాన్ని అందించి ఆసరాగా నిలిచే ప్రభుత్వ ఆసుపత్రులు నిరర్థకంగా మారిపోతాయి. కూటమి ప్రభుత్వం ప్రజల గురించి పట్టించుకోకుండా, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాల్సింది పోయి, ప్రైవేట్‌పరం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. కూటమి ప్రభుత్వపు నిర్ణయాలపై ప్రజలు నిరసిస్తున్నా, పట్టించుకోకుండా పెడిచెవిన పెట్టడం అన్యాయం. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేసేందుకు కంకణం కట్టుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై చేస్తున్న ప్రతి పోరాటానికి అండగా నిలుస్తున్న సర్వేపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ తప్పును తెలుసుకొని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపి, ప్రజల పక్షాన పని చేయాలని కోరుకుంటున్నాం. జగన్మోహన్ రెడ్డి సూచనలతో ఈనెల 28వ తేదీ సర్వేపల్లి నియోజకవర్గంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు జరిగే వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమ ర్యాలీలో సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని కోరుకుంటున్నాం.

# ది గర్ల్ ఫ్రెండ్... అత్యధిక రేటుతో రికార్డ్




నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఈ ఏడాది ఇప్పటి వరకు ఛావా, సికిందర్, కుబేరా, థామా సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఛావా సినిమా బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. సల్మాన్ ఖాన్‌తో నటించిన సికిందర్ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. అయితే ధనుష్‌తో కలిసి నటించిన కుబేరా సినిమా మాత్రం వంద కోట్లకు మించి వసూళ్లు రాబట్టి హిట్ చిత్రాల జాబితాలో నిలిచింది. థామా సినిమా మిశ్రమ స్పందన దక్కించుకుంది. అయితే ప్రతి సినిమా కూడా రష్మిక మందన్న స్థాయిని పెంచుతూనే వచ్చింది. ఆకట్టుకునే అందం తో పాటు తన నటనతో సినిమాల స్థాయిని పెంచుతూ ఉన్న రష్మిక మందన్న తన మోస్ట్ అవైటెడ్ లేడీ ఓరియంటెడ్ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అయింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది. టీజర్ విడుదల సమయంలోనే మ్యాటర్ ఉన్న సినిమా అనిపించింది. ఇప్పుడు ట్రైలర్ చూసిన తర్వాత ప్రతి ఒక్కరూ సినిమా విడుదల తేదీ ఎప్పుడు అని చెక్ చేస్తున్నారు. రష్మిక మందన్న తన నటన విశ్వరూపం చూపించినట్లుగా నటించిందని ట్రైలర్ చూస్తే అనిపిస్తుంది. ట్రైలర్ కట్‌తో సినిమాపై అంచనాలు, ఆసక్తి పెంచారు. నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ప్రేక్షకులు సినిమా కోసం ఎదురు చూడటం, థియేట్రికల్ రిలీజ్ కి ఉన్న బజ్ నేపథ్యంలో ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చింది. పలు ఓటీటీ సంస్థలు ముందుకు వచ్చినప్పటికీ నెట్‌ఫ్లిక్స్ వారు ఈ సినిమాను భారీ మొత్తాన్ని చెల్లించి దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ది గర్ల్ ఫ్రెండ్ సినిమాకు గాను నెట్‌ఫ్లిక్స్ ఇండియా వారు దాదాపుగా రూ.14 కోట్ల పెట్టినట్లు తెలుస్తోంది. ఒక లేడీ ఓరియంటెడ్ మూవీకి ఈ మొత్తం ఖచ్చితంగా ఎక్కువగా చెబుతున్నారు. మీడియం రేంజ్ బడ్జెట్ మూవీకి ఈ స్థాయి బిజినెస్ జరగడం రికార్డ్ అంటున్నారు. తప్పకుండా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందనే విశ్వాసం ను వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో కొందరు ఈ సినిమా థియేట్రికల్ రన్ విషయంలో దెబ్బ తీసినా కచ్చితంగా ఓటీటీలో సూపర్ హిట్‌గా నిలిచే కంటెంట్ అంటు న్నారు. రష్మిక మందన్న కోసం అయినా సినిమాను ఓటీటీ లో చూసేందుకు ప్రేక్షకులు నెట్‌ఫ్లిక్స్‌లో లాగిన్ అవుతారు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అందుకే ముందు చూపుతో నెట్‌ఫ్లిక్స్ ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను భారీ మొత్తానికి కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. రష్మిక మందన్న పుష్ప 2, యానిమల్, ఛావా సినిమాలతో బాలీవుడ్‌లో మంచి మార్కెట్‌ను క్రియేట్ చేసుకుంది. కనుక ది గర్ల్ ఫ్రెండ్ హిందీలోనూ కచ్చితంగా డీసెంట్ ఓపెనింగ్స్‌ను నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. తెలుగుతో పాటు సౌత్‌లో అన్ని భాషల్లోనూ సినిమా విడుదల కాబోతుంది. ఈ పాన్ ఇండియా లేడీ ఓరియంటెడ్ మూవీ బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయి వసూళ్లు నమోదు చేస్తుందో చూడాలి. పుష్ప 2 సినిమా విడుదల సమయంలోనే ది గర్ల్ ఫ్రెండ్ సినిమా పూర్తి చేయాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చింది. ఈ ఏడాదిలో అయినా ఉంటుందా లేదా అనుకుంటున్న సమయంలో ఎట్టకేలకు సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాలో హీరోగా దీక్షిత్ శెట్టి నటించాడు. అను ఎమాన్యూల్ సైతం ఈ సినిమాలో కనిపించబోతుంది. రావు రమేష్ ఈ సినిమాలో ముఖ్య పాత్రలో నటించాడు.

# బాహుబలి : ఆ పిచ్చి మళ్లీ మొదలైంది!



ప్రభాస్, రాజమౌళి కాంబోలో రూపొందిన బాహుబలి గురించి పదేళ్లుగా మాట్లాడుకుంటూనే ఉన్నాం. ఆ సినిమా సాధించిన వసూళ్లు, ఆ సినిమాలో ప్రభాస్ పాత్ర, రానా విలనిజం, రాజమౌళి డైరెక్షన్, అనుష్క బ్యూటీ అండ్ యాక్షన్, తమన్నా బ్యూటీ ముఖ్యంగా వీఎఫ్ఎక్స్... ఇలా సినిమాలోని ప్రతి ఎలిమెంట్ గురించి ఈ పదేళ్లుగా మాట్లాడుకుంటూనే ఉన్నాం. బాహుబలి మొదటి పార్ట్ విడుదల అయ్యి 10 ఏళ్లు అవుతుంది. అయితే అంతకు ముందు మూడు నాలుగు ఏళ్లు బాహుబలి గురించిన ముచ్చట్లు మీడియాలో చూస్తూనే వచ్చారు. సోషల్ మీడియాలో బాహుబలి గురించి అంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా పుకార్లు, ప్రచారం ను తెలుగు ప్రేక్షకులు మాత్రమే కాకుండా జాతీయ మీడియా సైతం చూసింది. ఆ స్థాయిలో బాహుబలి గురించి అప్పుడు ప్రచారం జరిగింది, ఇప్పటి వరకు ఏదో విషయం గురించి ప్రచారం జరుగుతూనే ఉంది. ఇప్పుడు మళ్లీ బాహుబలి ఫీవర్ మొదలైంది. 2015లో విడుదలైన బాహుబలి : ది బిగినింగ్, 2017లో విడుదలైన బాహుబలి : ది కంక్లూజన్‌లను కలిపి 2025లో బాహుబలి : ది ఎపిక్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రెండు పార్ట్‌లను కలిపి దాదాపుగా మూడున్నర గంటల పాటు ఎడిట్ చేశారట. ఇటీవల ది ఎపిక్ ట్రైలర్‌ను విడుదల చేశారు. రాజమౌళి మార్క్ మళ్లీ కనిపించింది. కొత్త సినిమా చూస్తామా అన్న ఫీల్ కచ్చితంగా బాహుబలి ది ఎపిక్ ట్రైలర్ కలిగించింది అంటూ విశ్లేషకులు, ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ బాహుబలి కోసం ప్రేక్షకులు ఎదురు చూసే విధంగా ట్రైలర్ కట్ ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు, రాజమౌళి ఈ రీ ఎడిట్‌కి, రీ రిలీజ్‌కి సైతం కాస్త ఎక్కువగానే శ్రద్ధ పెట్టి వర్క్ చేసినట్లుగా ఉన్నాడు. అందుకే ఆయన మార్క్ క్లీయర్‌గా కనిపించబోతుందని మేకర్స్ బలంగా చెబుతున్నారు. ఈ రీ రిలీజ్ కోసం రాజమౌళితో పాటు ప్రభాస్, రానా ఒక ఇంటర్వ్యూతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అనుష్క సైతం ఏదో ఒక రూపంలో బాహుబలి : ది ఎపిక్ ప్రమోషన్‌లో పాల్గొనబోతుందని తెలుస్తోంది. మొత్తానికి ఈ సినిమా గ్రాండ్‌గా రీ రిలీజ్ కాబోతుంది. దీన్ని చాలా మంది రీ రిలీజ్ అని కాకుండా బాహుబలి కొత్తగా మళ్లీ రాబోతుంది అన్నట్లుగా భావిస్తున్నారు. అందుకే 2015, 2017లో ఎలా అయితే బాహుబలి పిచ్చితో ప్రేక్షకులు, నెటిజన్స్ సోషల్ మీడియాలో ఊగి పోయారో ఇప్పుడు అలాగే బాహుబలి : ది ఎపిక్ గురించి తెగ మాట్లాడుకుంటున్నారు.


# 'మాస్ జాతర'కు సెన్సార్ క్లియర్.. ఈసారి హిట్టు కొట్టాల్సిందే!




మాస్ మహారాజా రవితేజ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'మాస్ జాతర'. గత కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు, ఈ సినిమా మంచి కమ్‌బ్యాక్ ఇస్తుందని అభిమానులు గట్టిగా నమ్ముతు న్నారు. కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై మొదటి నుంచీ మంచి అంచనాలే ఉన్నాయి. ఇప్పుడు ఆ అంచనాలను మరింత పెంచుతూ, సినిమా నుంచి ఒక కీలకమైన అప్‌డేట్ వచ్చేసింది. సినిమా విడుదలకు సమయం దగ్గర పడుతుండటంతో, 'మాస్ జాతర' టీమ్ అన్ని పనులను చకచకా పూర్తి చేస్తోంది. ప్రమోషన్లలో భాగంగా ఇప్పటికే పాటలతో సందడి చేస్తున్న మేకర్స్, ట్రైలర్ రిలీజ్‌కు కూడా డేట్ ఫిక్స్ చేశారు. ఈ క్రమంలోనే, సినిమాకు అత్యంత ముఖ్యమైన సెన్సార్ కార్యక్రమాలను కూడా విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. లేటెస్ట్‌గా అందిన సమాచారం ప్రకారం, 'మాస్ జాతర' సెన్సార్ బోర్డు నుంచి క్లీన్ U/A సర్టిఫికెట్‌ను పొందింది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. సినిమాలో మాస్ యాక్షన్‌తో పాటు, ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా అలరించే అంశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇది సినిమాకు మరింత ప్లస్ అయ్యే అవకాశం ఉంది. ఈ సర్టిఫికెట్‌తో, సినిమా విడుదలకు అన్ని అడ్డంకులు తొలగిపోయినట్లే. ఇక థియేటర్లలో మాస్ ఆడియన్స్‌కు అసలైన జాతర చూపించడానికి రవితేజ అండ్ టీమ్ రెడీ అయిపో యింది. భాను భోగవరపు ఈ చిత్రాన్ని ఒక పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మలిచినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన యంగ్ సెన్సేషన్ శ్రీలీల హీరో యిన్‌గా నటిస్తోంది. 'ధమాకా' తర్వాత ఈ జోడీ మళ్లీ రిపీట్ అవుతుండటంతో, వాళ్ల కెమిస్ట్రీ మరోసారి మ్యాజిక్ చేస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో అందించిన పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని, అక్టోబర్ 31న 'మాస్ జాతర' థియేటర్లలోకి రానుంది. ఇక రవితేజ ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాడో చూడాలి.

# 'ఓజీ' గౌరవార్థం నెట్‌ఫ్లిక్స్..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'ఓజీ' సినిమా గత నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. దసరా కానుకగా థియేట్రికల్ రిలీజ్ అయిన ఓజీ సినిమాను దీపావళి కానుకగా ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు నెట్‌ఫ్లిక్స్ తీసుకు వచ్చింది. ఇప్పటికే ఓజీ సినిమాను నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ మొదలు పెట్టారు. థియేట్రికల్ రిలీజ్ సమయంలో రీ సౌండ్ చేసిన ఓజీ ఓటీటీ స్ట్రీమింగ్ సమ యంలోనూ సోషల్ మీడియాలో అదే రేంజ్‌లో సందడి చేస్తున్నాడు.

ఓజీ సినిమాతో పవన్ కళ్యాణ్ తన ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఒక ఫుల్ మీల్స్ వంటి సినిమాను అందించాడు. ఆకట్టుకునే బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో తమన్ ప్రతి సీన్‌ను హైలైట్‌గా నిలిచే విధంగా చేశాడు అంటూ రివ్యూలు వచ్చాయి. ఓటీటీ స్ట్రీమింగ్ తర్వాత సినిమా గురిం చిన చర్చ మరింతగా సోషల్ మీడియాలో జరుగుతూ, విజువల్స్‌ను ఫ్యాన్స్ షేర్ చేస్తున్నారు. నెట్‌ఫ్లిక్స్‌లో పవన్ కళ్యాణ్ ఓజీ స్ట్రీమింగ్ నెట్‌ఫ్లిక్స్ ప్రత్యేకమైన వీడియోను రూపొందించడం ద్వారా సినిమాకు అలాగే పవన్ కళ్యాణ్ పై తమకు ఉన్న గౌరవంను చూపించే ప్రయత్నం చేసింది. దీపావళి సందర్భంగా స్ట్రీమింగ్ మొదలు అయింది కనుక ఈ సినిమా పోస్టర్‌ను దీపాలతో వెలిగించడం ద్వారా నెట్‌ఫ్లిక్స్ ఓజీని మరింత ప్రత్యేకంగా మార్చారు. పవన్ కళ్యాణ్ ఆర్ట్ వేసి, ఓజీ తరహా పోస్టర్ డిజైన్ చేసి దాన్ని మొత్తం దీపాలతో నింపేసి వాటిని వెలిగించి పవన్ ఫ్యాన్స్‌కి కన్నుల విందు చేశారు. ఇది ఖచ్చితంగా పవన్ ఫ్యాన్స్‌కి మాత్రమే కాకుండా పవన్ కళ్యాణ్‌కి కూడా గొప్ప గౌరవం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సాధారణంగా నెట్‌ఫ్లిక్స్ నుంచి ఇలాం టివి చాలా అరుదుగా మాత్రమే చూస్తూ ఉంటాం. పవన్‌కి ఉన్న స్టార్‌డం, ఓజీ సినిమాకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో ఇలా దీపావళిని నెట్‌ఫ్లిక్స్ సౌత్ ఇండియా వారు సెలబ్రేట్ చేయడం జరిగింది. ఓజీ సినిమాలో పవన్ కళ్యాణ్ ఎలివేషన్ ఓజీ సినిమాలో పవన్ కళ్యాణ్ లుక్ మొదలుకుని, ఆయన స్టైల్, డైలాగ్ డెలివరీ ఇలా ప్రతి ఒక్కటి ఆకట్టుకున్నాయి. కేవలం పవన్ కళ్యాణ్ కోసం సినిమాకు వెళ్లిన వారు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందుతారు అని మరోసారి ఓటీటీలో చూసిన వారు సైతం అంటున్నారు. పవన్ మార్క్ మేనరిజం మిస్ కాకుండా, ఆయన స్టైల్, ఆయన వింటేజ్ లుక్ ఇలా ప్రతి ఒక్కటి ఫ్యాన్స్‌ను కుర్చీ అంచున కూర్చోబెట్టే విధంగా దర్శకుడు సాహో సుజీత్ డిజైన్ చేశాడు. ఆయన ఈ సినిమా కోసం కాస్త ఎక్కువ సమయం కేటాయించాడు. ఆయన ఆ సమయం లో మూడు నాలుగు సినిమాలు చేసే అవకాశం ఉంది. అయినా కూడా ఓజీ పై నమ్మకంతో సుజీత్ మరే సినిమాకు కమిట్ కాకుండా, అంతకు ముందే కమిట్ అయిన నాని సినిమాను పక్కన పెట్టి మరీ వర్క్ చేశాడు. దాంతో ఓజీ ఔట్ పుట్ అద్భుతంగా వచ్చిందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాలో భారీ స్టార్‌కాస్ట్ ఉంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా ప్రియాంక అరుల్ మోహన్ నటించింది. పవన్ కళ్యాణ్, ప్రియాంక అరుల్ మోహన్ కాంబోలో వచ్చే పాటకు మంచి స్పందన వచ్చింది. ఆ పాటలో పవన్, ప్రియాంక ఇద్దరూ చాలా అందంగా, క్యూట్‌గా రియలిస్టిక్‌గా ఉన్నారు అంటూ ప్రేక్షకుల నుంచి స్పందన దక్కింది. ఇక కీలక పాత్రల్లో నటించిన ప్రకాష్ రాజ్, ఇమ్రాన్ హాష్మీ, శ్రియా రెడ్డి ఇలా ప్రతి ఒక్కరి పాత్రలు గుర్తుండి పోయేలా ఉన్నాయి. సినిమాలోని యాక్షన్ సీన్స్, వాటికి తమన్ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్, విజువల్స్ ఇలా ప్రతి ఒక్కటి పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కళ్లు మూసినా.. తెరిచినా గుర్తుకు వచ్చేలా ఉన్నాయి అనడంలో సందేహం లేదు. అందుకే ఓజీ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించింది, ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లోనూ అన్ని భాషల్లో ట్రెండ్ అవుతోంది.

# చంద్రబాబు పాలనను గాలికి వదిలేసారు

## - మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య విమర్శ





**గజపతినగరం,(రాజధాని వార్తలు):** కూటమి పాలన గాడి తప్పిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనను గాలికి వదిలేసారని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ బొత్స అప్పల నరసయ్య విమర్శించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తయిన ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు నియోజకవర్గ అభివృద్ధిపై ధ్యాసే లేదన్నారు. మంత్రి అవగాహన రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దత్తి గ్రామానికి వచ్చిన సమయంలో మర్రివలస బ్రిడ్జి కోసం వినతి పత్రం అందజేయడం చూస్తుంటే మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అవగాహన రహిత్యం స్పష్టమవుతుందన్నారు. ఎందుకంటే, కొనిస బ్రిడ్జితో పాటు మర్రివలస బ్రిడ్జికి కూడా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కే.ఏ.నాయుడు మంజూరు తీసుకురాగా, కొనిస బ్రిడ్జి పూర్తయిందని మర్రివలస బ్రిడ్జి పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ పనులకు కొత్తగా మంజూరు ఎందుకని ప్రశ్నించారు. ఈ మాత్ర పరిజ్ఞానం మంత్రికి లేకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల ముందు భీమసింగ్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామనిమని ప్రగల్బాలు పలికిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఇప్పుడు ఆ విషయాన్ని మరిచిపోయారన్నారు.

కోటి సంతకాల సేకరణను మరింత ఉధృతం చేస్తామని, నియోజకవర్గంలో నవంబర్ 26వ తేదీ నాటికి ప్రతి గ్రామంలో 8 కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు.

**ఈనెల 28న భారీ నిరసన ర్యాలీ:**

ఈనెల 28వ తేదీన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా నియోజకవర్గంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా బొత్స అప్పలనరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మేధావులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు, మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, ఎంపీపీలు చల్లా చల్లమనాయుడు, సింహాద్రి అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ కంది తిరుపతినాయుడు, మాజీ జడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరుబండి జైహింద్ కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు, బొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు చిన్నం నాయుడు, బెల్లాన త్రినాధ, గేదెల జగదీష్, కే. పైడెపు నాయుడు, పల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ వల్ల ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా నష్టపోతారు

## - ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం వలన రాష్ట్రంలోనీ ఎస్సీ, ఎస్టీలు తీవ్రంగా నష్టపోతారని జిల్లా వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరుబండి జైహింద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రైవేటీకరణ ఆలోచనను ప్రభుత్వము తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గూగుల్ డేటా సెంటర్ కోసం 22 వేల ఐదు వందల కోట్ల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వము ఇవ్వడం వల్ల రాష్ట్రానికి కలిగే ప్రయోజనము ఏమిటని ప్రశ్నించారు. 5000 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే, రాష్ట్రంలోని ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం ద్వారా ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు ఎంతో మేలు జరిగేది అన్నారు. తమ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ బాబు ఆదేశాల మేరకు, ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈనెల 25 నుంచి 30 తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

# ఆహార పదార్థాల కల్తీ, భద్రతపై స్పెషల్ డ్రైవ్ తనిఖీలు

## - ఆహార పదార్థాలు కల్తీపై కఠిన చర్యలు, లైసెన్స్ రద్దు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల ఆహార పదార్థాల కల్తీపై పలు ఫిర్యాదులు నమోద వుతున్న నేపద్యంలో జిల్లావ్యాప్తంగా ఆహార పదార్థాల కల్తీ, భద్రతపై స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి తెలిపారు. కలెక్టరేట్ లోజేసీ శుక్రవారం జిల్లా స్థాయి ఆహార భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల సం క్రాంతి, దసరా, దీపావళి సందర్భాలలో ఆహార కలుషితంపై పలు ఫిర్యాదులు అందాయని వీటిని దృష్టిలో ఉంచుకొని కాకినాడ, రాజమండ్రి ఆహార భద్రతా అధికారులను స్థానికంగా డిప్యూటేషన్ పై నియమించి తూనికలు కొలతల శాఖల అధికా రులు, పోలీసు అధికారుల సమన్వయంతో ఆహార భద్రతపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆహార విక్రయించే హొటల్, దుకాణాలను నిబంధన మేరకు తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు అతిక్రమించిన వారిని హెచ్చరిస్తూ ఆహార భద్రత, కల్తీని నియంత్రించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు, ఫ్రిజ్‌లలో నిలువ చేసిన హానికర పదార్థాల విక్రయంపై జరిమానాలు, శిక్షలు వంటి తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రజారోగ్యం అనేది చాలా కీలకమైన అంశమని ఆమె స్పష్టం చేశారు. అలాగే పాల ఉత్పత్తి, డైరీలు హొటల్లు క్రమంగా తనిఖీ చేసి కల్తీకి ఆస్కారం లేకుండా పటి ష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి అంశాన్ని నిర్దేశితంగా ప్రామాణికంగా అన్ని అను మతులతో నిర్వహిస్తున్నది లేనిది తనిఖీ చేయాల న్నారు. ఆహార పదార్థాలలో కల్తీని నిరోధించ డానికి అధికారులు సమన్వయం వహించాలన్నారు. విని యోగదారుల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా మార్కెట్‌లో లభించే ఆహార పదార్థాలు పాలు, నూనెలు, మసాలా పదార్థాలు, స్వీట్లు, పానీయాలు మొదలైనవి నాణ్యత ప్రమాణాలకు అను గుణంగా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. కల్తీ, మానవ ఆరోగ్యానికి హానికర మైన పదార్థాల వినియోగాన్ని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఆహార భద్రత చట్టాల అమలును పూర్తిగా పర్యవేక్షించాలని జెసి ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ అధి కారుల బృందాలు మార్కెట్లలో, హొటళ్లలో, స్వీట్స్ షాపుల్లో, తయారీ యూనిట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ పదా ర్థాలు తయారీ వద్ద అగ్నిమాపక పరికరాలు, పరిశుభ్రమైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయో లేదో పరిశీలించాలన్నారు. అనుమానాస్పద పదార్థాల స్యాంపిల్స్ సేకరించి, ప్రయోగశాలలలో పరీక్షలు నిర్వహించాలన్నారు. కల్తీ నిర్ధారితమైతే సంబంధిత వ్యాపారులపై జరిమానాలు, లైసెన్స్ రద్దు, కేసులు నమోదు చేస్తామన్నారు. ప్యాకేజ్డ్ ఆహారంపై ఎఫ్ ఎస్ ఏ ఐ లైసెన్స్ నంబర్ ఉందో లేదో తనిఖీ చేయాలన్నారు. నాణ్యత లేని లేదా అనుమానాస్ప దంగా కనిపించే పదార్థాలు విక్ర యించకుండా చూడాలన్నారు. పండుగల సీజన్ సంక్రాంతి దీపా వళి, దసరా సందర్భాలలో మిఠాయిలు, పానీయాలు మొదలైన వాటిలో కల్తీ ఎక్కువగా జరుగుతుందని, ఆ సమయంలో ఇటువంటి డ్రైవ్‌లు అవసరమన్నారు. ఆహార ఉత్పత్తి, నిల్వ, విక్రయ కేంద్రాలలో ఉన్న భద్రత ప్రమాణాలు స్వయంగా తనిఖీ చేయాలన్నారు. డిఆర్ఓ కే మాధవి మాట్లాడుతూ అధికారులతో జాయింట్ తనిఖీ టీములను ఏర్పాటు చేసి షెడ్యూల్ను ప్రకటించడం జరుగుతుందని ఆ ప్రకారం స్పెషల్ డ్రైవ్ జాయింట్ తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూనికలు కొలతలు శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ విశ్వేశ్వరరావు, జిల్లా ఆహార భద్రత అధికారి వై రామయ్య, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జిఏబి నందాజి (కాకినాడ), డిపిఓ, పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీ డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ : అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు శ్రీకాళహస్తి సమన్వయకర్త మరియు మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఒకటివ వార్డు వీయం పల్లి నుంచి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో మొదటి వార్డు వీ యం పల్లి నుంచి వైయస్సార్సీపి పార్టీ కార్యక్రమం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ఇచ్చి ఆ రాజ్యాంగం ప్రకారం ఒక దళితుడు డాక్టర్ ఒక ఇంజనీర్, ప్రొఫెసర్ అయ్యేవిధంగా ఆలోచనతో రాజ్యాంగం రాస్తే ఎంబీబీఎస్ అనేది ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు వస్తే కేవలం ఒక్క రూపాయితో ఎంబిబిఎస్ ని పూర్తి చేయవచ్చు. అదే చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేస్తున్న ప్రైవేటీకరణ వల్ల అక్కడ సీట్ కావాలి అంటే కనీసం ఐదు నుంచి 6 కోట్ల రూపాయలు కావాల్సి వస్తుంది అంత మొత్తంలో డబ్బులు పెట్టాలి అంటే కేవలం కోటీశ్వరుల వద్దనే ఉంటుందని తెలిపారు. పేదవాడి దగ్గర మధ్య తరగతి కుటుంబం దగ్గర కోట్లు ఖర్చు పెట్టే సొమ్ముతో వాళ్లకి ఉండదని తెలియజేశారు. వారికి ఎంబీబీఎస్ అనే సీటు దూరమవుతుంది. ఉన్నది రాష్ట్ర ప్రభుత్వము వేల ఎకరాలు ఇచ్చి నిధులు ఇచ్చి మరియు బిల్డింగ్స్ పూర్తి చేస్తా ఉంటే దాదాపు బిల్లింగ్ అని పూర్తయి ఉంటే కేవలం వన్ బై ఫోర్త్ పెట్టుబడికి ప్రైవేట వ్యక్తులు వద్ద ఎందుకు పోవాలి. రాష్ట్ర ప్రభుత్వమే మిగిలిన పెట్టుబడి పెట్టి ప్రభుత్వ సంస్థలన్నీ ఉంచి ప్రభుత్వ కళాశాల గాని ఏర్పాటు చేసి ప్రతి నిరుపేద కూడా దళితుడు మరియు ఒక మైనారిటీ ఒక మధ్య తరగతి విద్యార్థులందరికీ కూడా సీట్లు ఇస్తే వాళ్లు ఎంబిబిఎస్ పూర్తి చేస్తారు. పేదవాడికి నిజంగా సహాయము చేస్తారు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి వ్యాపారం ఇంకా కోట్లు సంపాదించాలని ఆలోచన వస్తుంది అదేవిధంగా ఉచితంగా విద్య అందిస్తే ఆ విద్య చదువుకున్న వైద్యుడు ఉచితంగా సేవ చేసిన ఆలోచన కలుగుతుందని తెలియజేశారు. ఈ యొక్క ఉద్దేశంతోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో దాదాపు 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని ఆ సంకల్పం పెట్టుకుని చేసుకున్నప్పుడు మధ్యలోనే ఆగిపోయినది ప్రభుత్వం మాలినప్పుడల్లా ఆగిపోయిన పనులను పూర్తి చేయాలని కానీ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసినాడు కదా అని అనుకుంటా పోతే ఈ రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలలు అనేది ఉండవు. నిరంకుశమైన వ్యక్తిత్వం చంద్రబాబు నాయుడుకి జ్ఞానోదయం కలగాలి అంటే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్కి కోటి సంతకాలతో మన యొక్క బాధంతా కూడా తెలియజేస్తామని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు నాయకులు పసల రమణయ్య, పసల సురేష్, పసల రామచంద్రయ్య, పసల కమలాకర్, సి ఆర్ టి ప్రసాద్, పసల ఈశ్వరయ్య. పసల కృష్ణయ్య, పట్టణ నాయకులు షేక్ సిరాజ్ భాష, పటాన్ ఫరీద్, సూరా సురేష్, ఉత్తరాది శరవణ కుమార్, ముని కృష్ణారెడ్డి, పులి రామచంద్ర, కమి వెంకటేశ్వర్లు, కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి,ఆవుల శ్రీనివాసులు,కాగితాల వెంకటాచలం, పసల నాగరాజు, కూలి నవీన్, నక్క రమణయ్య. నక్క శేఖర్. నక్క మనోహర్. నక్క గోపి. పసల మోహన్ కృష్ణ. మాస్. పసల సోము. పసల పవన్. కూలి భాను.కూలి గంగయ్య. అర్థమాల లోకేష్ పసల యుగంధర్.కయ్యూరి కోదండం. కొబాకు శంకర్. నాగరాజు వర్మ. పసల తిరుపాలు పైపురీ మహేష్. పసల లక్ష్మీ కృష్ణ పసల దేవేంద్ర సాగర్. పసల శివ. పసల సుజిత్.పసల గోవర్ధన్. కూలి సాయి తదితరులు పాల్గొన్నారు.

# “ప్రాణాలర్పించైనా ప్రైవేటీకరణను అడ్డుకుంటాం : మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య”





**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** నాయుడుపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటేకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం, వైయస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు డా. కాకాని గోవర్ధన్ రెడ్డి సూచనలు మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలంలోని పున్నెపల్లి గ్రామంలో వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి రచ్చబండ కార్యక్రమం, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సీపీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాద్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిదిగా సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు వైఎస్ ఆర్సీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు వైద్యవిద్యను అందించాలనే లక్ష్యంతో 17 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు జగనన్న సంకల్పించారని. అయితే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం విస్మరించి, తమ స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తూ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేయడాని వ్యతిరేకిస్తూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రచ్చబండ కార్యక్రమం, కోటి సంతకాలు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ఊహించని మద్దతు లభిస్తోందని చంద్రబాబు నిర్ణయాన్ని తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఉధృతంగా చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను గవర్నర్ కు తెలియజేసేలా మెడికల్ కళాశాల ప్రైవేటేకరణ పేరుతో జరుగుతున్న దోపిడీని అడ్డుకునేలా ఒక ఉద్యమలా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాద్ రెడ్డి, జిల్లా రైతు విభాగం దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నాయుడుపేట పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగుండ్ల ధనలక్ష్మి, బట్ట పృథ్వి, పందురు ప్రభాకరాజు, వెంకట సుబ్బరాజు, ప్రవీణ, వైఎస్ఆర్సీపీ నాయకులు, సర్పంచ్లు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



భీమిలి, **(రాజధాని వార్తలు):** రాష్ట్ర పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన, వాదప్రతివాద (డిబేట్) పోటీలను సిఐ బి. తిరుమలరావు నిర్వహించారు. ఈ పోటీలలో చుట్టుపక్కల పాఠశాలల నుండి దాదాపు 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీని ఎస్ఐ గౌరి పర్యవేక్షించారు. అధ్యాపకుల సహకారంతో పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయి. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు నగదు బహుమతులు కూడా అందజేస్తామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ బి.తిరుమలరావు, ఎస్ఐ గౌరి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యున్నత విద్యాబోధనే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు శంకుస్థాపన**
**- డైట్‌లో తరగతి గదులను ప్రారంభించిన మంత్రి కొండపల్లి**





**విజయనగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని విద్యార్థులందరికీ అత్యున్నత విద్యాబోధనను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్నారై సాధికారత వ్యవహారాల శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని వేణుగోపాలపురం ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థలో రూ.745.68 లక్షలతో నిర్మించనున్న సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ భవన సముదాయానికి మంత్రి శ్రీనివాస్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.

దీనిలో అత్యున్నత విద్యాశిక్షణను అందిం చేందుకు గాను భారీ ఆడిటోరియం, సెమినార్ హాల్, లైబ్రరీ, అదనపు తరగతి గదులు, హాస్టల్ భవనాలను నిర్మించనున్నారు. అదేవిధంగా ఇక్కడ రూ.65.25 లక్షలతో నిర్మించిన నాలుగు తరగతి గదులను, రూ.61.10 లక్షలతో నిర్మించిన ప్రహరీగోడను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు అత్యున్నత శిక్షణ ఇవ్వడానికి, ఆధునిక బోధనా పద్ధతులను నేర్పించడానికి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఏడాది కాలంలోనే ఈ భవనాలను పూర్తి చేస్తామని చెప్పారు. ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయుల కంటే మిన్నగా ప్రభుత్వ ఉపాధ్యాయులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి గాదె శ్రీనివాసుల నాయుడు, విజయనగరం శాసన సభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఏఎంసి ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, డిఈఓ యు.మాణిక్యంనాయుడు, సమగ్రశిక్ష ఏపిసి డాక్టర్ ఏ.రామారావు, డైట్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణారావు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో ఏరువాక శాస్త్రవేత్తలు పరిశీలన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** గత నాలుగు రోజులుగా పడు తున్న భారీ వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను పెద్దాపురం ఏరువాక శాస్త్రవేత్తలు శుక్రవారం పరిశీలించారు. సామర్లకోట మండలం మాధవ పట్టణం గ్రామంలో మండల వ్యవసాయాధికారి మురళి ఆధ్వర్యంలో ఏరువాక శాస్త్రవేత్తలు సీతారామం, శర్మలు పర్యటించి నీట మునిగిన వరి పొలాలను పరిశీలించారు. అలాగే రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలములో ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించాలన్నారు. అలాగే ఎకరానికి 30 కిలోలు యూరియ, 15 కిలోలు పోటాష్ ఎరువులును పైపాటుగా వేసుకోవాలన్నారు. ఈ పరిస్థితుల్లో వరిలో పాముపొడ తెగులు ఉధృతి ఎక్కువ రావడానికి అవకాశము ఉన్నందున ఈ తెగులు వరిలో దుబ్బు చేసే దశ నుండి ఆకులపై మచ్చలు ఏర్పడి క్రమేణ పెద్దపై పాముపొడ మచ్చలుగా మారుతాయన్నారు. ఉధృతి ఎక్కువైతే మొక్కలు ఎండిపోతాయని, దాని నివారణకు ప్రోపికోనజోల్ 1మిల్లీ లీటర్ లేదా వాలిడామైసిన్ 2 మిల్లీ లీటర్లు లేదా, హెక్సాకొ నజోల్ 2 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి దుబ్బుకి తగిలేలా 15 రోజులు వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. అలాగే వరిలో అగ్గి తెగులు ఉధృతికి ఈ వాతవరణము అనుకూలంగా ఉన్నందున అగ్గి తెగులు సోకినపుడు ముదురు ఆకులపై నూలుకండే ఆకారంలో గోదుమరంగు మచ్చలు వచ్చి ఆకులు ఎర్రబడతాయన్నారు. క్రమేపి మచ్చలు కలిసిపోయి పంట ఎండిపోయినట్లు కనిపిస్తుందని, దాని నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు లేదా కాసుగామైసిన్ 2 మిల్లీ లీటర్లు లేదా ప్యూజి వన్ 2 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. పొలంలో అధిక నీటి ప్రవాహము తర్వాత సుడిదోమ అశించే అవకాశము, దోమ ఉధృత ఎక్కువైనపుడు నివారణకు ఇతోపెన్ప్రాక్స 2 మిల్లీ లీటర్లు లేదా 1.5గ్రాముల ఎసిపేట్ లేదా 25 మిల్లీ లీటర్లు అమిడాక్లోప్రిడ్ లేదా 0.20 గ్రాముల దయోమిదో కామ్ లేదా డైనెటో ప్యూరాన్ 0.25గ్రాములు లేదా బిప్రొప్యూజన్ 1.6 మిల్లీ లీటర్లు లేదా పైమెట్రోజన్ 0.6 మిల్లీ లీటర్లు లేదా 2 మిల్లీ లీటర్లు బి. పి. యం.సి లేదా మోనోక్రోటోఫాస్ 2.2 మిల్లీ లీటర్లు చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. పొలాన్ని అడపా దడపా ఆరబెట్టాలని వారు రైతులకు సూచించారు.

# మానవత్వం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పెన్నానది పరివాహక ప్రాంతాలకు రక్షణగా వున్న పొర్లు కట్టల తాత్కాలిక మమత్తులకు నిధులు కేటాయించి మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బురదను సైతం లెక్క చేయకుండా బుచ్చిరెడ్డి పాళెం మండలం జొన్నవాడ సమీపంలోని బాపనపాడు గ్రామం వద్ద ఇటీవల పడ్డ వర్షాలకు కోతకు గురైన కరకట్టను ఆమె పరిశీలించారు. 2021 లో పెన్నానదికి భారీ వరదలు వచ్చిన సందర్భంగా బాపనపాడు వద్ద పొర్లుకట్టకు గండి పడ్డ విషయాన్ని స్థానికులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ వరదల కారణంగా గండ్లు పడి ఊళ్లకు ఊళ్లు ముంపుకు గురైన గతనుభవాలు పునరావృత్తం కాకూడదన్న ఉద్దేశంతోనే కోవూరు నియోజకవర్గ పరిధిలోని పెన్నా పరివాహక ప్రాంత పొర్లు కట్టలకు తాత్కాలిక మరమత్తులు చేపట్టామన్నారు. ఈ నెల 28 న భారీ తుఫాను వస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యలో రేపటి నుంచే మర్మత్తుల పనులు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో కరకట్టల గండ్లు పూడ్చే పనులు నాసిరకంగా చేయబట్టే నేడు ఈ పరిస్థితి వచ్చిందనన్నారు. 15 లక్షలు వెచ్చించి చేయనున్న బాపనపాడు, మినగల్లు పొర్లుకట్టల తాత్కాలిక మమర్మత్తులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి రెడ్డి గారు సూచించారు. సాగునీటి సంఘ అధ్యక్షులు, గ్రామ నాయకులు కరకట్టల మరమత్తు పనులను పర్వేక్షించాలని ఆమె పేర్కొన్నారు. బలహీనంగా వున్న పొర్లుకట్టలతో పెన్నా నది పరిసర గ్రామాలకు ముప్పు వుందని ప్రభుత్వం దృష్టికి తేగానే స్పందించి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. అభివృద్ధి, సంక్షేమాలతో పాటు ప్రజల క్షేమం కోరే మానవతావాదిగా ఆమె సిఎం చంద్రబాబు నాయుడుని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, కాగులపాడు సర్పంచ్ సురేష్, స్థానిక నాయకులు శంకర్, ప్రసన్నకుమార్ రెడ్డి, సుధాకర్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఆహార పదార్థాల కల్తీ, భద్రతపై స్పెషల్ డ్రైవ్ తనిఖీలు : జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల ఆహార పదార్థాల కల్తీపై పలు ఫిర్యాదులు నమోదవుతున్న నేపద్యంలో జిల్లావ్యాప్తంగా ఆహార పదార్థాల కల్తీ, భద్రతపై స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు లిజిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి వెల్లడించారు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఆహార భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల దసరా, దీపావళి సందర్భాలలో పలు ఫిర్యాదులు ఆహార కలుషితంపై అందాయని వీటిని దృష్టిలో ఉంచుకొని కాకినాడ, రాజమండ్రి ఆహార భద్రతా అధికారులను స్థానికంగా డిప్యూటేషన్ పై నియమించి స్పెషల్ డ్రైవ్లు, ఆహార భద్రత, తూనికలు కొలతల శాఖల అధికారులు, పోలీసు అధికారుల సమన్వయంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆహార విక్ర యించే హెూటల్ దుకాణాలను నిబంధన మేరకు తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు అతిక్రమించిన వారిని హెచ్చరిస్తూ ఆయా గ్యాపులను పూరించాలన్నారు. కల్తీ కాలం చెల్లిన ఆహార పదార్థాలు ఫ్రిజ్లో నిలువ చేసిన, హానికర పదార్థాల విక్రయంపై జరిమానాలు శిక్షలు వంటి తీవ్రమైన చర్యలు ఉంటా యన్నారు. ప్రజారోగ్యం అనేది చాలా కీలకమైన అంశమని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా పాల ఉత్పత్తి, డైరీలు, హెూటల్లు క్రమంగా తనిఖీ చేసి కల్తీకి ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలను గైకొనాలన్నారు. ప్రతి అంశాన్ని నిర్దేశిత ప్రామాణికంగా అన్ని అనుమతులతో నిర్వహిస్తున్నది లేనిది తనిఖీ చేయాలన్నారు. ఆహార పదార్థాలలో కల్తీనీ నిరోధించడానికి అధికారులు సమన్వయం వహించాలన్నారు. వినియోగదారుల ఆరోగ్యరక్షణ ధ్యేయంగా మార్కెట్‌లో లభించే ఆహార పదార్థాలు, పాలు, నూనెలు, మసాలా పదార్థాలు, స్వీట్లు, పానీయాలు మొదలైనవి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. కల్తీ, మానవ ఆరోగ్యానికి హానికరమైన పదార్థాల వినియోగాన్ని గుర్తించి కఠినచర్యలు గైకొనాలన్నారు. ఆహారభద్రత చట్టాల అమలును పూర్తిగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల బృందాలు మార్కెట్లలో, హెూటళ్లలో, స్వీట్స్ షాపుల్లో, తయారీ యూనిట్లలో అక స్మాత్తుగా తనిఖీలు నిర్వహిస్తూ, పదార్థాలు తయారీ వద్ద అగ్నిమాపక పరికరాలు హైజిన్ వాతావరణ పరిస్థితులు ఉన్నాయో లేదో పరిశీలించాలన్నారు. అనుమానాస్పద పదార్థాల స్యాంపిల్స్ సేకరించి, ప్రయోగశాలలలో పరీక్షలు నిర్వహించాలన్నారు. కల్తీ నిర్ధారితమైతే సంబంధిత వ్యాపారులపై జరిమానాలు, లైసెన్స్ రద్దు, కేసులు చేయాలన్నారు..ప్యాకేజ్డ్ ఆహారంపై FSSAI లైసెన్స్ నంబర్ ఉందో లేదో తనిఖీ చేయాలన్నారు. నాణ్యతలేని లేదా అనుమానాస్పదంగా కనిపించే పదార్థాలు విక్రయించకుండా చూడాలన్నారు.పండుగల సీజన్ సంక్రాంతి, దీపావళి, దసరా సందర్భాలలో మిఠాయిలు, పానీయాలు మొదలైన వాటిలో కల్తీ ఎక్కువగా జరుగుతుందని, ఆ సమయంలో ఈ డ్రైవ్‌లు అత్యంత అవసరమన్నారు. ఈ తనిఖీలు నిర్వహించడమనేది ప్రజా ఆరోగ్య రక్షణకై కీలకమైన చర్యగా ఆమె అభివర్ణించారు. ఆహార ఉత్పత్తి నిల్వ విక్రయ కేంద్రాలలో ఉన్న భద్రత ప్రమాణాలు స్వయంగా తనిఖీ చేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్ నోడల్ అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి కడప ఉదయభాస్కర్ ప్రసంగిస్తూ ఆహార పదార్థాలు తయారు చేసే చోట్ల పరిశుభ్రత అంశాల పట్ల మిగిలిపోయిన ఆహార వ్యర్థాలు ట్రైన్లలో వేయకుండా సైంటిఫిక్‌గా డిస్పోజల్ సక్రమంగా జరుగుతున్నది, లేనిది వంటి అంశాలపై తనిఖీలలో పర్యవేక్షించాలని ఆదేశించారు. టీ కప్పులు, ఆహార పదార్థాలు, పార్సిలలో హానికర ప్లాస్టిక్ వినియోగానికి చెక్కు పెట్టేలా ప్రత్యామ్నాయ పర్యావరణహిత క్యారీ బ్యాగులు ఉత్పత్తి చేసే సంస్థలను ప్రోత్సహించి ఆ యొక్క ఉత్పత్తులను ఆచరణల్లోకి తెచ్చే దిశగా యోచన చేయాలని ఆదేశించారు. డిఆర్ఓ కే మాధవి మాట్లాడుతూ అధికారులతో జాయింట్ తనిఖీ టీములను ఏర్పాటు చేసి షెడ్యూల్ను ప్రకటించడం జరుగుతుందని ఆ ప్రకారం స్పెషల్ డ్రైవ్ జాయింట్ తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూనికలు కొలతలు శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ విశ్వేశ్వరరావు, జిల్లా ఆహార భద్రతఅధికారి వై రామయ్య, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జిఏబి నందాజి (కాకినాడ) డిపిఓ పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనలో సుస్థిరిత సాధించాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో పేదరిక నిర్మూలన దిశగా డి.ఆర్.డి.ఏ చేస్తున్న కార్యక్రమాలు సుస్థిరత సాధించే దిశగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన డిఆర్డిఎ, మెప్మా సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ హెచ్ జిలకు అవసరమైన శిక్షణలు ఇవ్వడం ద్వారా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.ప్రస్తుతం ఆర్. సెటి, సీడాప్, డిడియు- జికెవై ద్వారా ఇస్తున్న శిక్షనలతో పాటు జిల్లా సమైఖ్యల ద్వారా కూడా శిక్షణలు ఇవ్వాలని సూచించారు. సుమారు 82 వేల బంగారు కుటుంబాలు గుర్తించడం జరిగిందని, సెర్ఫ్ కార్యకలాపాలు కూడా పి-4 కు అనునంధానం చేసి మార్గదర్శిలుగా చేయాలని కలెక్టర్ సూచించారు. మెప్మా కార్యక్రమాలు విస్తృత పరచాలని, బ్యాంక్ రుణాలతో పాటు స్వయం ఉపాధి కల్పించాలని ఆదేశించారు. స్వయం ఉపాధిలో కొత్త యూనిట్లను స్థాపించడంతో పాటు, ఉన్నవాటిని బలోపేతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా స్త్రీ నిధి ఋణం నెలవారీ చెల్లించవలసిన రుణ వాయిదాల వివరాలతో కూడిన స్త్రీ నిధి గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిపిఓ బాలాజీ, డిఆర్డిఎ పిడి శ్రీనివాస్ ఫణి, మెప్మా పి.డి చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు మిండగుదిటి శిరీష్ ఆధ్వర్యంలో అమలాపురం నియోజకవర్గం స్థానిక పలు ప్రైవేటు కళాశాల నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు మాట్లాడుతూ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏదైతే పేద మధ్యతరగతి వర్గాలకి మెడికల్ విద్యా మరియు వైద్యం అందకూడదనే దుర్మార్గపు ఆలోచనలో భాగంగా మెడికల్ కళాశాలలు పి. పి. పి పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన కోసం ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు. ఏదైతే నేడు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చేస్తున్న సంఘటనల గురించి విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు తోరం గౌతమ్ రాజ్ పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి సుజిత్, అమలాపురం పట్టణం విద్యార్థి విభాగం అధ్యక్షుడు బడుగు మోహన్, అమలాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఐటీ విభాగం అధ్యక్షుడు కుంచే సుభాష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్శిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్శిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లూబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# మద్యం దుకాణాలపై నిరంతర తనిఖీలు

**- గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించిన, వేలంపాటలు వేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు**
**- నిబంధనలకు లోబడి మద్యం వ్యాపారులు విక్రయాలు జరపకపోతే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం : ఎక్సైజ్ సీ.ఐ జే.జనార్ధన్ రావు, ఎక్సైజ్ ఎస్.ఐ పి.నరేంద్ర కుమార్**





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బెల్ట్ షాపులకు సంబంధించి గతంలో నమోదైన కేసులలో పట్టుబడిన పదిమందిని గజపతినగరం తహసిల్దార్ సమక్షంలో శుక్రవారం హాజరు పరచడం జరిగిందని, వారి వద్ద నుంచి ఒక సంవత్సర కాల పరిమితితో 2 లక్షల రూపాయల విలువ గల బాండులను తాసిల్దార్‌కు సమర్పించి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సి.ఐ జె.జనార్ధన్ రావు విలేకరులకు తెలియజేశారు. గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల 16 మద్యం షాపుల వద్ద మద్యం నాణ్యతను వినియోగదారులు సులభంగా అర్థం చేసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ వారు సురక్ష యాప్‌కు సంబంధించిన కార్డు బోర్డులు, స్టిక్కర్లు పెట్టించడం జరిగిందని ఆయన అన్నారు .సురక్ష యాప్‌ను వినియోగదారులు సులభంగా ఏ విధంగా వినియోగించాలో ముద్రించడం జరిగిందని ఆయన అన్నారు. హాలో గ్రామ్ ద్వారా వినియోగదారులు స్కాన్ చేసి మద్యం నాణ్యతను తెలుసుకోవచ్చునని అన్నారు. మద్యం వినియోగదారులు లైసెన్సు ఉన్న మద్యం షాపుల నుంచే మద్యం కొనుగోలు చేయాలని బయట వ్యక్తుల వద్ద నుంచి కొనుగోలు చేయవద్దని సీ.ఐ సూచించారు. గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన, బెల్ట్ షాపులు నిర్వహణ కోసం వేలంపాటలు వేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీ.ఐ జనార్ధన్ రావు హెచ్చరించారు.మద్యం దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామని, నిబంధనలకు లోబడి మద్యం వ్యాపారులు విక్రయాలు జరపకపోతే వారిపై కఠిన చర్యలు తప్పవని జనార్ధన్ రావు హెచ్చరించారు.ఎంఆర్పి ధరకు మించి మద్యం షాపులు మద్యం విక్రయించిన, గ్రామాల్లో నాటు సారాయి ఆనవాళ్లు ఉన్న 9440902367 ఫోన్ చేసి తమకు ఫిర్యాదు చేయాలని జే జనార్ధన్‌రావు కోరారు. ఫిర్యాదు దారుల పేర్లు గోప్యంగా ఉంచబడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై పి.నరేంద్ర కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# భీమిలిలో 28న వైఎస్సార్ సీపీ భారీ బైక్ ర్యాలీ






**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** వైద్య విద్యపై కూటమి నిర్ణయాలకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ ఈ నెల 28న భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తామని నియోజకవర్గం వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. ఎండాడ లోని పార్టీ కార్యాలయంలో 'వైఎస్సార్ సీపీ ప్రజా ఉద్యమం' కార్యక్రమం పై నియోజకవర్గం లోని నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్, మజ్జి శ్రీను కుమార్తె మజ్జి సిరమ్మ ఇతర నాయకులతో చర్చించి కార్యాచరణ దిశానిర్దేశం చేశారు. అనంతరం "ప్రజా ఉద్యమం" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ "మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా వై.ఎస్.ఆర్. సి.పి. పోరాడుతుందని, కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులతో కలిసి ఉద్యమిస్తాం" అన్నారు. ఈనెల 28న భీమిలి నియోజకవర్గంలో తగరపువలస ఫుట్‌బాల్ గ్రౌండ్ నుంచి భీమిలి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్టు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా భవిష్యత్తు తరాలు ఏవిధంగా నష్టపోతున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో కోటి సంతకాల ఉద్యమం మొదలవగా, ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకొచ్చి మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. "ఇది రాజకీయాలకు సంబంధించిన విషయం కాదు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకి సంబంధించిన అంశం. అందరూ చేయిచేయీ కలపాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రజా సంఘాలు, మేధావులు, రాజకీయ పార్టీలు, ఉద్యమ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, భీమిలి నియోజవర్గ వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల సభ్యులు, మండల మరియు వార్డు కమిటీ సభ్యులు, మహిళా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధుల్లో పందులను వదిలితే కఠిన చర్యలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య సమస్యకు కార ణంగా నిలుస్తున్న పందులను వీధుల్లో వదిలితే చర్యలు తప్పవని పందుల పెంపకం దారులను మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పెద్దాపురం పట్టణ పరిధిలోని పందుల పెంపకందారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పందులు వీధుల్లో తిరుగుతూ చెత్త కుప్పలను సిద్ధం చేస్తున్నందున వీధులన్నీ అపరిశుభ్ర వాతావరణం ఎలా ఉంటుంది అన్నారు. దానితోపాటు పందులు విచ్చలవిడిగా ప్రజల మధ్య తిరుగుతుండడంతో ప్రజల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని యజమానులు వారి పందులను పట్టణానికి దూరం గా షెడ్యూల్ ఏర్పాటు చేసుకొని అక్కడ ఉంచాలని, తద్వారా పట్టణంలో పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి సహకరించాలని తెలిపారు. లేదంటే పందులను స్వాధీనం చేసుకోవడంతో పాటు యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మున్సి పాలిటీలోని మెప్మా కార్యాలయంలో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ప్రజలతో "పురయాప్" డౌన్లోడ్లు వేగవంతం చేయించి మున్సిపల్ సేవలను ఆన్లైన్లో పొందే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇంకా ఉదయం కమిషనర్ పట్టణంలోని నాయిబ్రాహ్మణ కాలనీ నుండి సత్తెమ్మ కాలనీ రోడ్డు వరకు నిర్మిస్తున్న సిసి డ్రెయిన్ పను లను తనిఖీ చేసినారు. అలాగే రాగంపేట పుంత రోడ్డు-9వ వార్డులో కమిషనర్ ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan